జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 20 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

పాఠకులకు
ప్రకటనకర్తలకు
ఏజెంట్లకు
దీపావళి
శుభాకాంక్షలు

నేడు దీపావళి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు మంగళవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం

## ఏపీని ఏఐకి చిరునామాగా
# మారుద్దాం



- విశాఖలో నిర్వహించే సీఐఐ సదస్సులో పెట్టుబడులే కాదు పాలసీ మేకింగ్‌పైనా చర్చ
- సదస్సు నిర్వహణపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలి
- పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలి

**అమరావతి**

విశాఖలో వచ్చే నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం - మిగతా3లో



## లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం..
# ఎక్కడికి రమ్మన్నా వస్తా

‘బాబు చేసిన కల్తీని వైఎస్సార్‌సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారు

ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవీఆర్ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది

ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వైరీ చేయడం లేదు.


**హైదరాబాద్**

నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం,. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు.
ఆదివారం, అక్టోబర్ 19వ తేదీ హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ‘బాబు చేసిన కల్తీని వైఎస్సార్‌సీపీపై రుద్దే యత్నం - మిగతా3లో

## ఎంఐఎం తొలి జాబితాలో
# ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్



- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎంఐఎం తొలి జాబితా విడుదల
- మొత్తం 25 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన పార్టీ
- జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు టికెట్లు కేటాయింపు
- ధాకా నుంచి రాణా రంజిత్ సింగ్, సికంద్రా నుంచి మనోజ్ కుమార్ దాస్ పోటీ
- ఆజాద్ సమాజ్ పార్టీ, జనతా పార్టీలతో కలిసి కూటమిగా బరిలోకి
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనున్న పోలింగ్



## చంద్రుడిపై వాతావరణంపై
# సూర్యుడి ప్రభావం!

- ఇస్రోకు కీలక సమాచారం పంపిన చంద్రయాన్-2!
- చంద్రుని ఎక్సోస్పియర్, వాతావరణం, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం సహాయపడుతుంది
- ఇస్రోకు చెందిన చంద్రయాన్-2 లూనార్ ఆర్బిటర్ అంతరిక్ష శాస్త్ర రంగంలో తొలిసారిగా ఈ సమాచారాన్ని సేకరించినట్లుగా వెల్లడి

## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు

- అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరం
- నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్ట్‌లను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- “ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది
- రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది



## జీఎస్టీ సంస్కరణలు
# సామాన్యులకు ఒక వరం


సూపర్ జీఎస్టీతో దేశంలో పెరిగిన వస్తువుల అమ్మకాలు

అవగాహనలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించిన మంత్రి కొలుసు పార్థసారధి



**ఏలూరు/నూజివీడు**

జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ’సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ’ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను - మిగతా3లో



## తమిళనాడులో
# కొత్త రాజకీయ పార్టీ

- ఈసీకి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన రాజకీయ పార్టీ
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని హైకోర్టులో పిటిషన్
- 2026 ఎన్నికల్లోపు ఉమ్మడి గుర్తు కోసమే ఈ ప్రయత్నం
- విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- ఆరు వారాల్లోగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఈసీకి స్పష్టం
- తమిళనాడు సీఈఓ నుంచి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్న ఈసీ

## అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే
# డామినేషన్

- ఏపీ కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి
- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు
- ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్




**ఆస్ట్రేలియా**

ఆంధ్రప్రదేశ్ కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో ఏపీ ఎన్ఆర్ టి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్ పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక ఆఫీసర్ ను ఇవ్వడం జరిగింది. మా ప్రధాని గారికి కూడా ఇంతగా స్వాగతం ఉండదని అతను అంటున్నాడు. మీ జోషే వేరు. మీ మాస్ జాతర సూపర్. తెలుగుజాతికి గుర్తింపు తీసుకువచ్చిన - మిగతా3లో

# భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**కూటమి ప్రభుత్వం హామీ అమలు చేయాలి**

**ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద**

**ధర్నా కరపత్రాలు విడుదల**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రాష్ట్రంలో భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కూటమి ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భవణ నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు గాలి చంద్ర, సలీం భాషా తెలిపారు.ఆదివారం రాయచోటి బంగ్లా సర్కిల్ వద్ద కాలేజీ గ్రౌండ్ లో ధర్నా కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు భవణ నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ,పడాల రమణ ఆహ్వానితులుగా పాల్గొంటారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, సంక్షేమ బోర్డులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సొంత నిధులు కోటి రూపాయలు జమ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు.గత ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా దారి మల్లించిన సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40వేల పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు విడుదల చేయాలని కోరారు.భవణ నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద కార్మికులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హుస్సేన్, నరసింహా, వెంకటేష్, బాబు గోవిందు , రామదాసు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# వెల్దుర్తిలో ముమ్మరంగా కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ





**మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు వైయస్సార్ రాష్ట్ర కార్యదర్శి కంగాటి ప్రదీప్ రెడ్డి గారు వీరి ఆధ్వర్యంలో**

**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 19 వెల్దుర్తి మండలం** పేదప్రజలకు విద్యా,వైద్యం అందించాలని మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి మెడికల్ కాలేజీలను మంజూరు చేయిస్తే, కూటమి ప్రభుత్వం వాటిని బినామీలకు అప్పగించేందుకు ప్రైవేటీకరణకు మొగ్గు చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ మండల కేంద్రం అయిన వెల్దుర్తి వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నందు వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారు, ఆర్టిఐ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి మరియు జడ్పీటీసీ సుంకన్న జిల్లా కమిటీ నాయకులు మండల కమిటీ నాయకులతో కలసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఐదేళ్ల పాలనలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. వాటిని కొనసాగిస్తే జగనన్నకు మంచి పేరు వస్తుందనే దుర్బుద్ధితో తన బినామీల కోసం పీపీపీ పేరును అడ్డుపెట్టుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఆరోగ్య శ్రీ, 108,104, అమ్మఒడి,ఉచిత విద్య, వైద్యం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను జగనన్న అమలు చేశారని వివరించారు. కరోనాను సైతం ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించారన్నారు.. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు..

# అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్.

-మొదటిపేజీ తరువాయి



వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగు వాడి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు మన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేస్తే ఢిల్లీనే గడగడలాడించి తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏ ఆశయాలతో తెలుగుదేశాన్ని స్థాపించారో అక్కడి నుంచి జన నాయకుడు, మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబునాయుడు గారు తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను దగ్గర చేశారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఆనాడు చాలా మంది ఎగతాళి చేశారు. ఫ్లైఓవర్లు కడితే అభివద్ధి జరిగినట్లా, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుందని ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారి నోటి నుంచి మాట రావడం లేదు. ఆయన వయస్సు 75 అయినా ఇప్పటికీ 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది యువకులం ఉన్నాం. ఇప్పటికీ ఆయన స్పీడ్ ను మేం అందుకోలేకపోతున్నాం. ఆయన క్వాంటం కంప్యూటింగ్ అంటే నాకే అర్థం కాలేదు. నేను చాట్ జీపీటీలో వెతికాను. అందుకే ఆయనను విజనరీ అంటాం. ఇంకొకరిని ప్రిజనరీ అంటాం. అర్థం అయిందా రాజా! అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐ లు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అంటారు. నేను మాత్రం మిమ్మల్ని ఎంఆర్ఐ లు అంటాను. ఎంఆర్ఐ లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. గత 16 నెలలుగా మీరు చూస్తే.. ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్ ను ఒక ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం. నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, కష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను ఢిఫెన్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్ తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా తీర్చిదిద్దుతోంది మీ ప్రజా ప్రభుత్వం. కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నాం. వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారం. గూగుల్ ను ఏపీకి రావాలని నేను కోరినప్పుడు కేంద్రంలో కొన్ని చట్టాల్లో సవరణలు చేయాలని చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీతో మాట్లాడారు. అప్పుడు ప్రధాని స్వయంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారితో మాట్లాడి చట్టాలను సవరించే పరిస్థితి. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఇదేవిధంగా జరిగింది. ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి వచ్చింది. ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్ టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్ తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం

-మొదటిపేజీ తరువాయి

గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, టాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని

## బాపట్లలో సీసీ కెమెరాలు ప్రారంభించిన డీఎస్పీ రామాంజనేయులు



**బాపట్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆధునిక సీసీ కెమెరాలను డీఎస్పీ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, వాహనాలను గుర్తించడంలో సులభతరం అవుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన దాతలను డీఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో సీఐ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**వెల్దుర్తి జడ్పిటిసి దాదిపోగు సుంకన్న**



**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 19** మండల ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని జడ్పిటిసి దాదిపోగు సుంకన్న దీపావళిలి శుభాకాంక్షలు తెలిపారు చీకటిపై వెలుగు,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకుంటున్నలి దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లులి తొలగి,వెలుగులు నిండాలని,ప్రతి కుటుంబం సుఖలి సంతోషాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచాను కాల్చే విధంగాలి చూసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారులి ..

## అక్టోబర్ 20 వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం"రద్దు.

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.**



**ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబరు 19 కర్నూలు జిల్లా** ప్రజలకు,పోలీసులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన.జిల్లా ఎస్పీ,అక్టోబర్ 20 వ తేది సోమవారం దీపావళి పండుగ (ప్రభుత్వ సెలవు దినం కావడంతో) సంధర్బంగా కర్నూలు కొత్తపేటలో ని కర్నూల్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జరగబోయే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) ను రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ,ప్రయాసలతో జిల్లా ఎస్పీ గారి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

## 143 రద్దు కార్యక్రమ విజయవంతం చేయండి



**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 19 కర్నూలు** సోమవారం కడప ఆర్ డి ఆఫీస్ దగ్గర 143 రద్దు చెయ్యాలి అని ధర్నా కార్యక్రమమునకు ఏఎన్ఎం లు ఎంపిహెచ్ఎస్ఎఫ్ అండ్ ఎంపీహెచ్ఎస్ మెయిల్స్అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలి అని కోరుచున్నాము మాధవ రాజు కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చారు.

## 'లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం.. ఎక్కడికి రమ్మన్నా వస్తా'

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది... ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదు.డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుంది. అద్దెపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. అ?ద్దెపల్లి జనార్ధన్, టీడీపీ కుమ్మక్కయ్యాయి. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నంచి స్పందనలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా.. వస్తా. ఏపీలో మంచినీటి ్నకుళాయిల కన్నా.. బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారు' అని మండిపడ్డారు.

# రాజకీయ లబ్ధి కోసము ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు గారి మీద అబండాలు వేయడం సరికాదు

**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు కడవల సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ చిట్యాల గ్రామంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి గారిని అడ్డుకున్న దానిని రాజకీయ లబ్ధి కోసమా బడుగు బలహీన వర్గాల అండగా ఉండే కే.ఈ. కుటుంబం మీద ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు గారి మీద అబండాలు వేయడం సరికాదని అలాగే బడుగు బలహీన వర్గాలకు చెందిన వాల్మీకుల కులస్తున్ని సొసైటీ చైర్మన్ గా చేస్తే చదువు రాని వాడివని కించపరుస్తూ వాల్మీకుల మనోభావాలను దెబ్బ తినే విధంగా మాట్లాడడం సబబు కాదని జరిగింది. మీ బావ ప్రదీప్ రెడ్డి కోయిలకొండ సొసైటీ చైర్మన్ చదువు రాదని చదవలేడని ఎగతాళి చేస్తున్నారు కదా మరి మా ఎమ్మెల్యే గారు కే. ఈ.శ్యాం కుమార్ గారికి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి గారు ఇద్దరిలో ఎవరు ఇంగ్లీష్ లో అనర్గళంగా చదవడం ,రాయడం ఎవ్వరు చేస్తారో చూద్దాం, శ్రీదేవి గారూ ఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ అని ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు జగన్. మాట్లాడేటప్పుడు సంస్కారం ఉండాలి. నిన్న మీ బావగారు మాట్లాడిన విధానం చూస్తుంటే మీకు బడుగు బలహీనవర్గాల మీద వాల్మీకుల మీద ఎంత ప్రేమ ఉందో తెలుస్తోంది. మీలాగా మేము సొంత సామాజిక వర్గానికి ఒక్కటే అధికారాలు ఇవ్వలేదు. మా కే. ఈ. కుటుంబం ఎప్పుడూ బడుగు బలహీన వర్గాలకు అండదండలుగా ఉంది. ఎప్పటికీ ఉంటుంది. మీ కుటుంబం మీ మామ గారి వాళ్ళ నాన్న గారి నుంచి ఫ్యాక్షన్ కుటుంబం , ఒక్కరి మాటలు విని చంపే అంత అనాగరికత లో ప్రజలు లేరు , కురవ భీషన్న కుటుంబానికి మీ కుటుంబం చంపారు, వారి పిల్లలు మీ భర్తను చంపారు అని మొత్తం జిల్లాకే తెలుసు, సొసైటీ %జజుూ% కురవ సోమన్న ఏమయ్యాడు అని ఇంత వరకు ఆచూకీ కూడా తెలియదు ఇలా ఎంతోమంది కుటుంబాలను నాశనం చేసి పోట్టన పెట్టుకున్నారు వాళ్లలో ఎవరు మీ కుటుంబంపై పగ తీర్చుకుంటారు అంతేగాని, ఈ కుటుంబం చేసింది కె .ఈ.శ్యాం బాబు చేయించాడు అనే మాటలు మాట్లాడడం పద్ధతిగా మాట్లాడడం నేర్చుకోవాలి , నీ మరిది



వెంకట్రాంరెడ్డి క్రిష్ణగిరి మండలానికి ఎంపీపి చేశారు అసలు ఆ మండలంలోని ఆయన నివాసం లేదు ఆయన ఇల్లు లేదు ఆయనకసలు ఓటు హక్కు లేకుండా ఉన్నవారిని రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను పాటించకుండా ఎంపీపీని చేశారు . ఆ ఎంపీపీ పదవి కోసం ఏ విధంగా అలజడి సృష్టించి గొడవలు చేసి బెదిరించి పోలీసు బలగాల మోహరింప చేసి చేశారు మొత్తం చిట్యాల గ్రామం అంతా చూసింది.ఇది మీకున్న విజ్ఞతి రాజకీయాలపై మీకున్న విజ్ఞానం. కర్నూలు జిల్లాలో బడుగు బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యం రావడం రాజకీయ పదవులు అనుభవించుతున్నారు అంటే అది ఒక కే.ఈ కుటుంబం ద్వారానే జరిగిందని ఈ కర్నూలు జిల్లాకే తెలుసు. కోటి సంతకాలు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మీరు చేస్తున్న ఈ కార్యక్రమం ఇంతకుముందు కూడా కోటి సంతకాల కార్యక్రమాలు అనేక రాజకీయ పార్టీలు చేపట్టాయి ఈ కోటి సంతకాల సేకరణ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ల లోను మండల హెడ్ క్వార్టర్లలో జరుగుతుంది మీలాగా గ్రామాలలో గొడవలు తీసుకురావడానికి సాయంత్రం 6 గంటల పైన పోయి పచ్చ గున్న గ్రామాలలో గొడవలు రేపి ఏదో విధంగా రాజకీయ లబ్ధి చేసి అయ్యో ఆడవాళ్ళని చూడకుండా గొడవలు చేస్తున్నారు దిగుతున్నారు మాపైన దాడులకు దిగుతున్నారని ఒక సింపతిని క్రియేట్ చేసుకోవడానికి మీరు ఇలాంటి చీప్ ట్రిక్స్ కు పాల్పడడం సబబు కాదు శ్రీదేవి గారు. మీరు పదే పదే కే.ఈ కుటుంబం పైన మా ఎమ్మెల్యే గారు అయినటువంటి కే. ఈ.శ్యాంబాబు పైన అనవసరమైన ప్రేలాపనలు అనవసరమైన మాటలు మాట్లాడడం సబబు కాదని ఇలానే మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తిన వెంకటరాముడు గారు సాంబశివ రెడ్డి గారు తుగ్గలి నాగేంద్ర గారు ఆలమకొండ నబి గారు మనోహర్ చౌదరి గారు చందోలి తిరుపాల్ గారు తిమ్మాయి చౌదరి గారు ఎర్రగుడి వెంకటస్వామి గారు,చందోలి రంగప్ప గారు,వెంకటపతి గారు లోక్నాథ్ గారు తిరుపాల్ నాయుడు గారు కొమ్మ వెంకటేష్ గారు పర్ల శ్రీనివాస్ గారు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓ బి సి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకరించాలి

**ఓ బి సి అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు**



**రాయచోటి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** అన్నమయ్య జిల్లా,రాయచోటి పట్టణంలో ఓబీసీల అభివృద్ధికి రాజకీయ అవకాశాలు మరియు వ్యాపారిస్తులను ప్రోత్సహించే దిశగా కూటం ప్రభుత్వం అడుగుల వేయాలని సౌత్ ఇండియా ఓబీసీ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ బీసీ కులాల లక్ష్యసాధనకై అజెండాను రూపొందించామని వారు తెలిపారు.ఈ అజెండాలో చట్టపరమైన రిజర్వేషన్ అమలు కోసం నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జన గణనలో కుల గణన శాస్త్రీయ పద్ధతిగా జరగాలని, సమాజంలో బీసీలకు రాజకీయంగా, సాంఘికగా మరియు ఆర్థిక వనరులన్నింటిలో 55% ప్రాతనిత్యం కల్పించాలని వారి డిమాండ్ చేశారు.అలాగే పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ ,తమిళనాడు లలో బీసీ కుల గణన జరిగాయని తెలంగాణ ప్రభుత్వం 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కులాలకు కేటాయించారని అదే రకమైన కార్యచరణ మన రాష్ట్రంలోనూ జరగాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈనెల 12వ తారీఖున విజయవాడలో సౌత్ ఇండియా ఓబిసి సెమినార్ నిర్వహించామని.. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యవర్గంలో సౌత్ ఇండియా ఓ బి సి అధ్యక్షునిగా జబ్బల శ్రీనివాసులు ను, గౌరవ అధ్యక్షుడిగా తట్టి అర్జున్ రావు మరియు గౌరవ సలహాదారుని గా నమ్మే అప్పారావు యాదవ్ లను నియమించి జనరల్ బాడీ మెంబర్గా 17 మందితో కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**శిరివెళ్ల అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** ప్రజలు పర్యావరణహితంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శిరివెళ్ళ పట్టణ ముస్లిం, మైనారిటీ నేత బి.సి. ఫిదా హుస్సేన్ దీపాల పండుగగా పిలువబడే దీపావళి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ , తెలుగుదేశం పార్టీ శిరివెళ్ళ పట్టణ ముస్లిం మైనారిటీ నేత బి.సి. ఫిదా హుస్సేన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పండుగ ప్రతి ఇంటా వెలుగులు , ఆనందం , ఐశ్వర్యం , శాంతి , సౌభాగ్యం నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఫిదా హుస్సేన్ మాట్లాడుతూ... దీపావళి పండుగ అనేది చీకటి పై వెలుగు , అజ్ఞానం పై జ్ఞానం , చెడు పై మంచి విజయాన్ని సూచిస్తుంది. అమావాస్య రాత్రి చీకటిని తొలగించేందుకు వెలిగించే దీపాలు మనలోని అంధకారాన్ని కూడా తొలగించాలనే ఆత్మీయ సందేశాన్ని ఇస్తాయి , అని అన్నారు. ప్రజలందరికీ శాంతి , సుఖం , ఐశ్వర్యం నిండిన జీవితం కలగాలని ఆయన ఆకాంక్షించారు. దీపావళి పండుగ మనసుల్లో వెలుగులు నింపుతూ , సానుకూల ఆలోచనలకు దారితీయాలని , ప్రతి ఒక్కరి ఇంటా సంతోషం , సౌభాగ్యం వెల్లివిరియాలని , ఆ లక్ష్మీదేవి చల్లని చూపు ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలకు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఫిదా హుస్సేన్ ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు , నాయకులకు , ప్రజా ప్రతినిధులకు , అధికారులకు మరియు తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగను ఆనందంగా , అయితే పర్యావరణహితంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేలుళ్లు , కాలుష్యం వల్ల పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పండుగ మన సమాజంలో ఐక్యత , స్నేహం , మానవతా విలువలను పెంపొందించాలన్నారు. మతం , కులం , వర్గం అనే భేదాలు లేకుండా అందరూ కలిసి జరుపుకునే ఈ పండుగ మన దేశ సాంస్కృతిక వైవిధ్యానికి చిహ్నం , అన్నారు. దీపావళి కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా , అది మన మనసుల్లో కొత్త ఆశలు , కొత్త వెలుగులు నింపే శుభసమయం అని ఫిదా హుస్సేన్ అన్నారు. చివరగా ఆయన ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు , కొత్త అవకాశాలు , సంతోషాలు నింపాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అని తెలిపారు.



## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## బాల సదన్ నందు బాణా సంచా మరియు స్వీట్ లు పంపిణి



**ఆళ్లగడ్డ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** ఆదివారం సాయంత్రం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చింతకుంట్ల రోడ్డులో గల బాల సదన్ నందు దాదాపు 40 మంది విద్యార్థిని విద్యార్థులకు(దాదాపు 35 వేలు విలువగల) దీపావళి సందర్భంగా దుస్తులు , బాణాసంచా మరియు స్వీట్స్ పంపిణీ చేసినారు, ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ డి ఎస్ పి ప్రమోద్ ముఖ్య అతిథిగా విచ్చేసినారు, ఈ కార్యక్రమానికి టంగుటూరు. సత్యనారాయణ . బైసాని.రవి ప్రకాష్ మరియు పోలే పల్లె. సత్యనారాయణ స్పాన్సర్ చేసినారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ పోలేపల్లె సత్యనారాయణ మరియు సెక్రెటరి బైసాని రవి ప్రకాష్ మరియు రోటరి సభ్యులు, ఇన్నర్ వీల్ సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్థులలో విలువలు పెంపొందించడమే ఆపస్ లక్ష్యం

**బద్వేల్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యార్థులలో విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టెం చెన్నయ్య అన్నారు.ఆదివారం బద్వేల్ గౌతం జూనియర్ కళాశాల లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్ )బద్వేల్ రీజియన్ సమావేశం జిల్లా అధ్యక్షులు శెట్టెం చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ ఆపస్ ఉపాధ్యాయ సమస్యలతో పాటు, పిల్లలలో జాతీయ భావం, నైతిక విలువలు పెంపోందిచడం, దేశభక్తి నిర్మాణం చేయడం ద్వారా విద్యార్థులలో ఉత్తమ భావి భారత పౌరులుగా రూపొందించేందుకు నిరంతరం పనిచేస్తుంది అని, ఇలాంటి సంస్థలో పనిచేయడం గర్వంగా ఉంటుంది అని అయన తెలియజేసారు.అలాగే ప్రభుత్వము అనేక బకాయిలు ఉంటే కేవలం ఒక డి. ఎ తో సరిపెట్టడం తీవ్ర నిరాశకు గురించేసిందన్నారు, రావలసిన బకాయి ల కోసం ఐ. ర్, పి.ర్.సి,సరెడందర్ లీవ్స్ ఎన్క్యాష్మెంట్, ఇ.హెచ్.యస్, సిపిఎస్ వారికి చెల్లించాల్సిన డి.ఏ నగదు బకాయిలు తదితర అంశాలపై రాబోయే రోజులలో ఉద్యమించక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నదని,దీనిని గమనించి ప్రభుత్వం త్వరితగతిన ఈ అంశాల పరిష్కరించేందుకు కృషి చేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం బద్వేల్,గోపవరం, అట్లూరు,బి కోడూరు మండలాలకు నూతన మండల కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శులుగా యం, అంకయ్య, బి. నరసింహారెడ్డి బద్వేల్ గౌరవ అధ్యక్షులు యన్, శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు,ఆర్. రామకృష్ణం రాజు ప్రధాన కార్యదర్శి గా ఎం. నంద కిషోర్ రెడ్డి,ఆర్థిక కార్యదర్శి కె. శ్రీనివాసులు ఉపాధ్యక్షులు ఎ. గురయ్య,జాయింట్ సెక్రటరీ ఎస్. తిరుపాలయ్య,సి. శ్రీనివాసులు,మహిళ ప్రముఖ్ అనురాధ, గోపవరం మండల గౌరవ అధ్యక్షులు జి. శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి కె. వి. రమణ, ఆర్థిక కార్యాదర్శి ఎ. వి. సుబ్బయ్య, ఉపాధ్యక్షులు బి. మోహనరెడ్డి, ఎం. శివకుమార్, సుబ్బారాయుడు, జాయింట్ సెక్రటరీ నాగేంద్ర, ఓబుళపతి,బి. మఠం గౌరవ అధ్యక్షులు నారాయణ స్వామి, అధ్యక్షులు చెన్నక్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి హరినాథ్, బి. కోడూరు మండల అధ్యక్షులు ఆర్. వి. బాబురావు, ప్రధాన కార్యదర్శి లక్మిరెడ్డి, ఆర్థిక కార్యదర్శి రామసుబ్బారెడ్డిలను ఎన్నుకున్నారు.



## 54.19 లక్షల రూపాయల ఖర్చుతో కె .రామాపురం నుండి మంగళ కాలనీ మదనపల్లి రోడ్డు వరకు సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** ఆదివారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే కే రామాపురం నుండి మంగల్ కాలనీ మీదుగా మదనపల్లి రోడ్డు వరకు రూ: 54.19 లక్షలు ఖర్చుతో టిడిపి నాయకుడు మాజీ కౌన్సిలర్ చెంగా ఈశ్వరయ్య నిర్మించిన నూతన



సి.సి రోడ్డు ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి, ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్ మరియు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మంత్రి గారికి గజమాలతో బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

౨ బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్

**బద్వేల్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ మరియు ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు ౨ దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం ౨ సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని ?50,000 నుండి ?1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను ?2 లక్షల నుండి ?5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఈ హెచ్ ఎస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ౨ ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు, ఎన్‌జీవో హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని తెలిపారు. దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ



జేఏసీ అధ్యక్షులు శ్రీ విద్యాసాగర్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. రమణ గారికి ఉద్యోగ సంఘాల తరఫున అభినందనలు తెలిపారు. పిఆర్సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా జేఏసీ హర్షించింది. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత మరియు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం శ్రీ విద్యాసాగర్, శ్రీ రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మరియు ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారికి, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ గారికి, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి, చీఫ్ సెక్రటరీ శ్రీ కే. విజయానంద్ గారికి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు టి. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, . విద్యాసాగర్ గారు ప్రధాన కార్యదర్శి, డి. వి. రమణ,గారు, కడప జిల్లా అధ్యక్షులు జేఏసీ ఛైర్మెన్, బి. శ్రీనివాసులు , కార్యదర్శి, నిత్యపూజయ్య, మరియూ వారి కార్యవర్గ సభ్యుల పక్షాన, బద్వేల్ తాలూకా జేఏసీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు,అభినదనలు తెలియ చేశారు.

# మొన్న జరిగిన మోడీ సభకు 70% బోయ వాల్మీకిలే

కానీ బోయ వాల్మీకి డబుల్ ఇంజన్ సర్కార్ మొండిచేయి

**ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలో బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి నాయుడు అధ్యక్షతన బివిఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారేళ్ళ అంజి నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రచారంలో ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ బోయ వాల్మీకిలను ఎస్టి చేస్తామని ఆరోజు అన్నారు 2014 ఎన్నికల్లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు అయినా ఎలాంటి స్పందన లేదు ఆరోజు ఇప్పుడు దేశంలో రాష్ట్రంలో ఒకటే సర్కార్ కూటమి ప్రభుత్వం డబల్ ఇంజిన్ సర్కార్ మొన్న కర్నూలు జిల్లాలో జరిగినటువంటి దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ కార్యక్రమం నిర్వహించి ఆ సభకు దాదాపుగా 70% మంది బోయ వాల్మీకి వెళ్లారు బోయ వాల్మీకిల్ ఎస్టీ రిజర్వేషన్ వస్తుందని దేశ ప్రధాని నోట నుండి చెబుతారని కళ్ళు కాయలు కాచేదాక ఎదురు చూసాం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేశ



ప్రధాని నరేంద్ర మోడీకి చెప్పి బోయ వాల్మీకులు ఎన్నో దశాబ్దాల పోరాటానికి ఫలితం వస్తుంది అనుకున్నాం కానీ బోయ వాల్మీకుల్ని పూర్తిగా మోసం చేశారు అనిపిస్తుంది ఈ కూటమి ప్రభుత్వానికి చెబుతున్నా దేశంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్గా దూసుకుపోతున్నారు బోయ వాల్మీకులను ఎస్టీలుగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి ఆ బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తీసుకోవాలి లేనిపక్షంలో బివిఎస్ ఆధ్వర్యంలో బోయ వాల్మీకులు అందర్నీ ఐక్యమత్యం చేసి గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాడుతాం మా ప్రాణాలైనా అర్పిస్తాం బోయ వాల్మీకిల్ని ఎస్టీ సాధించేంతవరకు పోరాడుతూనే ఉంటాం ఈ బోయ వాల్మీకి నాయకులు పాల్గొన్నారు

# 30 వేల రూపాయల కోసం లక్షలాది ప్రజల ప్రాణాలు పణంగా పెడతారా

– ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప జిల్లా ప్రతినిధిదీపావళి పర్వదినాన ప్రొద్దుటూరు బైపాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన పటాకా అంగళ్ల మధ్య ఫైర్ ఇంజన్ కనబడకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. అనుకోని ప్రమాదాలు సంభవిస్తే పరిస్థితి ఏం అవుతుందోననే భయంతో అక్కడి ప్రజలు ఆందోళన చెందారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష వెంటనే స్పందించారు. ఫైర్ ఆఫీసర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు అడిగారు. దీనికి స్పందించిన ఫైర్ ఆఫీసర్, “పటాకా స్టాల్స్ వేసుకున్న వ్యాపారులు ?30,000 ఫైర్ డిపార్ట్‌మెంట్ చలానా చెల్లించకపోవడంతో మేము వాహనం పంపలేకపోతున్నాం” అని తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఇర్ఫాన్ భాష, “ప్రజల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యం కాదు. ఆ చలానా మొత్తాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున చెల్లిస్తాం. కానీ వెంటనే ఫైర్ ఇంజన్‌ను అక్కడికి పంపండి” అని తెలిపారు. దీంతో ఫైర్ ఆఫీసర్ తక్షణమే చర్యలు తీసుకొని ఫైర్ ఇంజన్‌ను బైపాస్ రోడ్‌కు పంపించారు. అనంతరం ఇర్ఫాన్ భాష పటాకా షాపులు ఏర్పాటు చేసిన ప్రదేశానికి వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, ఫైర్ ఆఫీసర్ మరియు స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాల రహితంగా పటాకాలు ఉంచేలా సూచనలు చేశారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ సూచనల ప్రకారం, ఎగ్జిట్ మార్గాలు, అగ్నిమాపక ఏర్పాట్లు మరియు అత్యవసర పరిస్థితుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా దగ్గర ఉండి చూశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ “ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను పట్టించుకోవడం లేదు. అనుమతులు పూర్తిగా రాకముందే పటాకా షాపులు ఏర్పాటు చేయడాన్ని అధికారులు ఎలా అనుమతించారు? ఇది




నిర్లక్ష్యానికి నిదర్శనం” అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేసారు. ప్రజల భద్రత కోసం ముందుకు వచ్చిన ఇర్ఫాన్ భాష జోక్యం, ఫైర్ ఇంజన్ చేరుకోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ఎంపీపీ రాచపాటి రామాంజినమ్మ




**ప్రజా జ్యోతి తుగ్గలి** ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఎంపీపీ రాచపాటి రామాంజనమ్మ ఎంపీపీ గౌరవ సలహాదారుడు రాచపాటి హనుమంతు లు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకుంటున్న దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి,వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని వారు ఆకాంక్షించారు. పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచాను కాల్చే విధంగా చూసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి పండుగను జరుపుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

## వైసిపి ఆర్టిఐ వింగ్ జిల్లా కార్యదర్శిగా న్యాయవాది గువేరా..



**కాకినాడ జిల్లా అక్టోబర్ 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆదేశాలతో వైసిపి పార్టీ అనుబంధ విభాగాల నుండి నియోజకవర్గం లో పలువురు వైసిపి పార్టీ నాయకులు కు నామినేటెడ్ పదవులు వరించాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామానికి చెందిన న్యాయవాది ఆలూరు సత్యనారాయణ మూర్తి (గువేరా) వైసిపి ఆర్టిఐ వింగ్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన గువేరా మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఈ పదవిని ఎంపిక చేసిన ముద్రగడ గిరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గువేరా కు మండలంలోని వైసీపీ మండల కన్వీనర్ రామిశెట్టి నాని , ఎంపీటీసీ అమరాధి కాశీ, ఆర్టిఐ వైసిపి మండల వి0గ్ అధ్యక్షుడు రామిశెట్టి దొరబాబు, కత్తిపూడి సొసైటీ మాజీ చైర్మన్ పప్పుల సూర్య చక్ర రావు, గొల్లపల్లి దొరబాబు, గుర్రాజు, అభినందనలు తెలిపారు.

## అసంపూర్తిగా ఉన్నవిశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాలుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే సత్య ప్రభని కోరిన..

౨ జిల్లా క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ ధరణాలకోట శ్రీను



**కాకినాడ జిల్లా అక్టోబర్ 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడులో అసంపూర్తిగా ఉన్న విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నీ జిల్లా క్రమ శిక్షణ కమిటీ వైస్ చైర్మన్ ధరణాలకోట శ్రీను,సంఘ సభ్యులు కలసి కోరారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు.వృత్తులు తగ్గిపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గి,ఆర్థికంగా వెనుక బడిపోతున్నారని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మా ణానికి తమవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి మున్సిపాలిటీ నందు అన్ని వీధులలో సిసి రోడ్డులు,

డ్రైనేజీ వ్యవస్థను రాబోయే రోజులలో పూర్తి చేస్తాం మంత్రి మండిపల్లి

**రూ: 9.00 లక్షల రూపాయల ఖర్చుతో . రామాపురం అక్షర స్కూల్ నందు రోడ్ కు భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** రామాపురం నందు గల అక్షర స్కూల్ వీధి టిడిపి నాయకుడు మాజీ కౌన్సిలర్ చెంగా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సి.సి రోడ్డు కు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి, ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్,కౌన్సిలర్ మదన్ మోహన్ రెడ్డి మరియు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మంత్రి గారికి గజమాలతో బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు.

## మంత్రి మండిపల్లి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన దిన్నెపాడు వాటర్ షెడ్ చైర్మన్ సుబ్బరాజు మరియు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ లు



**చిన్నమండెం అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో)** మండలంలోని పడమటికోన గ్రామంలో మంత్రి స్వగ్రామం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన లక్కిరెడ్డిపల్లి మండలం,దిన్నెపాడు గ్రామం మాజీ ఎంపీటీసీ వాటర్ షెడ్ చైర్మన్ చిట్రాజు. సుబ్బరాజు మరియు దిన్నెపాడు మాజీ సర్పంచ్ రవిరాజు తెలుగుదేశం నాయకులు దిన్నెపాడు నీటి సంఘం చైర్మన్ మార్ల రామ్మోహన్ రెడ్డి తెలుగుదేశం బీసీ నాయకులు కాంట్రాక్టర్ సుబ్బరాజు ఈ సందర్భంగా మంత్రిగారిని వారు దుశ్యాలవతో ఘనంగా సత్కరించారు.. లక్కిరెడ్డిపల్లి మండలం నందు త్వరలోనే వైసీపీలో ఉండే ముఖ్య నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోనన్నారని వారు తెలిపారు.

# 400 కోట్లతో మోడీ భజన సభ నిర్వహించడం దుర్మార్గం




**బద్వేల్ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈనెల 16వ తేదీన కర్నూల్ లో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే పేరుతో నిర్వహించిన మోడీ భజన సభకు 400 కోట్లు ఖర్చు పెట్టడం దుర్మార్గమని ఆ 400 కోట్లు రాయలసీమ జిల్లాలకు 50 కోట్ల చొప్పున ఇచ్చిన అంతో కొంత అభివృద్ధి జరిగేదని సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్ హెచ్చరించారు ఆదివారం స్థానిక భగత్ సింగ్ నగర్ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే పేరుతో నిర్వహించిన ఈ సభ పూర్తిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భజనకు మాత్రమే పరిమితమైందని అన్నారు స్వార్ధ వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు కర్నూలు సభ వేదికగా మారిందన్నారు ఒకరి నుండి ఒకరు పొగడ్తలతో ప్రసంగించడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లేదా రాయలసీమకు ఈ సభ ద్వారా ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదని నరేంద్ర మోడీ ని అబద్ధపు పొగడ్తలతో ముంచెత్తడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోటీ పడడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టు మిట్టాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా నుండి సుమారు 400 కోట్ల రూపాయలు ఈ బహిరంగ సభకు అనవసరపు ఖర్చు పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని మరో మారు కర్నూలు సభ ద్వారా స్పష్టమైందని అన్నారు రాయలసీమకు సంబంధించి స్పెషల్ ప్యాకేజీ నిధులు గాని కడప స్టీల్ ప్లాంట్ గాని వాటి గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు మరోవైపు రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ తెస్తామన్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రకటించడం విరుద్ధంగా ఉందన్నారు అమెరికా దేశంలోని గూగుల్ డేటా సెంటర్ తో ఏర్పడే వాయు కాలుష్యం, ధార్మిక కాలుష్యం ద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అక్కడ అభ్యంతరన వ్యక్తం చేస్తున్నారని కానీ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అవన్నీ దాచిపెట్టి వైజాగ్ కు గూగుల్ డేటా సెంటర్ ను తీసుకొచ్చినట్లు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు ప్రపంచంలో ఎక్కడ ఇవ్వని విధంగా గూగుల్ డేటా సెంటర్కు మొత్తం 85 వేల కోట్ల రూపాయలలో రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇవ్వడాన్ని తీవ్ర అభ్యంతరం చేస్తున్నామని అన్నారు రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు కు నిధులు విడుదల చేయడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని వారు దుయ్యబట్టారు కడప ఉక్కు ఫ్యాక్టరీ మహానాడు వేదికగా 10 రోజుల్లో ప్రారంభిస్తామని చెప్పి కర్నూల్ లో జరిగిన సభలో ఉక్కు పరిశ్రమఊసే ఎత్తకపోవడం మోడీకి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడమేనని రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకురావడం నిధులు సమీకరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో 16 నెలలకే నాలుగు సార్లు మోడీ సభలు పెట్టడం వల్ల ప్రతిసారి వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారం అవుతుందని అన్నారు రాయలసీమలో దొరుకుతున్న వివిధ వనరులు దృష్టిలో పెట్టుకొని పరిశ్రమలు వచ్చే దానికోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఇక్కడి వలసలు ఆత్మహత్యలు నిరుద్యోగం పారదలలోని అందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే, జకరయ్య బి, అనిల్ ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, జయరామరాజు, విజయరావు, మహబూబ్ బాషా, నారాయణ, చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసిపి పాలనలో కుదలైన పారిశ్రామిక రంగం కూటమి పాలనలో కుదురుకుంటుంది.

**అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి )**చంద్రబాబు ,లోకేష్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ. నాడు టిడిపి ప్రభుత్వం తెచ్చిన మైక్రోసాఫ్ట్ తో హైదరబాద్ రూపురేఖలు మారితే,నేడు గూగుల్ డేటా సెంటర్ వలన విశాఖ రూపురేఖలు మారనున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా అన్ని ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు,పరిశ్రమలు చూసి జీర్ణించుకోలేక వైసిపి వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారు.చేజర్ల కోవూరు లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 2019-24 మధ్య వైసిపి పాలనలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కుదేలైంది .నాటి వైసిపి పాలకుల నిర్వాకం వలన రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నది. అంతకు ముందు టిడిపి పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి చేసుకొన్న ఒప్పందాలను రద్దు చేయడం,పారిశ్రామిక వేత్తలను వేధించడం వలన పరిశ్రమలు అన్ని పక్క రాష్ట్రాలకు తరలిపోయి రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కుదేలైంది. వైసిపి నాయకులు వేధింపులతో అమరరాజ, లూలు,ఫ్రాంక్లిన్ టెంపుల్డన్, జాకీ లాంటి అనేక ప్రసిద్ధి సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయి. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు కూడా తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తల చుట్టూరు తీరుగుతుంటే, మన రాష్ట్రంలో ఆనాటి వైసిపి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల పై కక్ష పూరిత చర్యలకు దిగి,పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం వదిలి పోయేవరకు వెంట పడి వేధించారు. మరలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గారు దేశ విదేశాల్లో తిరిగి అనేక మంది పారిశ్రామిక వేత్తలను కలసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీరిద్దరి కృషి ఫలితంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి అనేక మంది ముందుకు వస్తున్నారు.ఈ17 నెలల కూటమి ప్రభుత్వం లో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అదే విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ ను రాష్ట్రానికి తీసుకొచ్చారు.నాడు చంద్రబాబు కృషితో వచ్చిన మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చితే, నేడు గూగుల్ డేటా సెంటర్ వలన విశాఖపట్నం రూపురేఖలు మరబోతున్నాయి. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తుంది. అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా అన్ని ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుంది. విశాఖపట్నం కు ఐటి కంపెనీలు తీసుకురావడంతో పాటు,అమరావతిలో క్వాంటం వ్యాలిని తీసుకొస్తున్నారు రాయలసీమలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజక్టు లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కూటమి పాలనలో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు,పరిశ్రమలు చూసి జీర్ణించుకోలేక వైసిపి వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారు.ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ సేవల మీద గళం విప్పిన సిపిఎం




**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రైవేట్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేసిన యాజమాన్యం. ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయి పది రోజులు అవుతున్న పట్టించుకోని కూటమి ప్రభుత్వము. ఆరోగ్యశ్రీ హాస్పిటలకు చెల్లించాల్సిన 2700 కోట్లు విడుదల చేయాలి. ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిచిపోవడంతో అల్లాడుతున్న పేద మధ్యతరగతి ప్రజానీకం. ప్రెస్ మీట్ లో సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఏర్పడిన దగ్గర నుంచి 2700 వందల కోట్ల రూపాయలు హాస్పిటల్ కి ఇవ్వాల్సిన బకాయిలు నిలిచిపోయాయని దానితో ప్రజలు పది రోజుల నుంచి ఇబ్బందులకు గురవుతున్నారని మరియు ఆరోగ్య శ్రీ ఉన్నటువంటి హాస్పిటల్లో మీరు డిశ్చార్జ్ అయ్యే లోపల ప్రభుత్వం నుంచి డబ్బులు మీ పేరు మీద వస్తే డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని లేనిపక్షంలో మీరే వైద్య ఖర్చులు భరించాలని వసూలు చేస్తున్నారు. కావున వెంటనే ప్రభుత్వము హాస్పిటల్కు ఇవ్వాల్సిన బకాయిలను విడుదల చేసి పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకోవాలని అన్నారు కొందరు ఆరోగ్య శ్రీహాస్పిటల్లో కూడా ప్రభుత్వం ఇచ్చేది తీసుకొని మరీ పేషంట్ల వద్ద అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వీటి పై ప్రభుత్వం దృష్టి పెట్టి అటువంటి ఆరోగ్య శ్రీ హాస్పిటల్ ను సీజ్ చేయాలని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో సుందరయ్య నగర్ ఏరియా కార్యదర్శి శేఖర్ డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ హరి పాల్గొన్నారు.

# ప్రభుత్వం రెడ్డి అధికారులపై వివక్ష చూపుతోంది

రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తీవ్ర ఖండన

**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప జిల్లా తాళ్ల పొద్దుటూరు ఎస్సై హృషికేశ్వర రెడ్డి ని సస్పెండ్ చేసిన ఘటనపై రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇటీవలి కాలంలో అధికార పదవుల్లో ఉన్న రెడ్డి అధికారులపై ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకుంటున్న తీరు ప్రజాస్వామ్యానికి తగినది కాదని రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే పెండ్లిమర్రి ఎస్సై మధుసూధన్ రెడ్డిని అవినీతి పేరుతో సస్పెండ్ చేయడం, ఇప్పుడు తాళ్ల పొద్దుటూరు ఎస్సై హృషికేశ్వర రెడ్డిపై కూడా ఆరోపణలు చేసి సస్పెండ్ చేయడం వెనుక రాజకీయ ఉద్దేశ్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ విధంగా ఒక నిర్దిష్ట సామాజిక వర్గానికి చెందిన అధికారులను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం ప్రభుత్వం యొక్క వైఖరి పక్షపాతం మరియు ప్రతీకార రాజకీయాల ప్రతీక అని అన్నారు. ప్రభుత్వం నిజంగా అవినీతి వ్యతిరేకంగా వ్యవహరిస్తే, అన్ని వర్గాల అధికారులపై ఒకే ప్రమాణంతో విచారణ జరగాలి. కానీ ఇక్కడ మాత్రం "రెడ్డి" అనే పేరున్న అధికారులను మాత్రమే టార్గెట్ చేస్తూ సస్పెన్షన్ల వర్షం కురిపించడం గమనార్హమని పేర్కొన్నారు. ఇలాంటి వివక్షాత్మక చర్యలు కొనసాగితే, రాష్ట్రవ్యాప్తంగా రెడ్డి కమ్యూనిటీ భారీ స్థాయిలో ఆందోళనలు చేపడుతుందని ఆర్ సి డి ఎస్ హెచ్చరిస్తోంది. ప్రభుత్వం వెంటనే ఈ చర్యలను సమీక్షించి, అన్యాయంగా సస్పెండ్ చేసిన అధికారులను విధుల్లోకి పునర్నియమించాలని ఆర్ సి డి ఎస్ డిమాండ్ చేస్తోంది.



## మెగా నిర్వహణలో కీలకపాత పాత్ర పోషించిన నారా లోకేష్ గారిని ఎవరైనా అభినందించాల్సిందే .



**అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు రూరల్ నుంచి మెగా కి ఎంపికైన 75 మందిని ప్రత్యేకంగా ఆహ్వానించి, సన్మానించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గత ప్రభుత్వం మెగా ని మరచిపోయింది .చెప్పిన మాట ప్రకారం మెగా ని నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో మెగా కి ఎంపికైన 75 మందిని ప్రత్యేకంగా ఆహ్వానించి, సన్మానించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ చెప్పిన మాట ప్రకారం మెగా ని నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పరిశ్రమలు యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. మెగా నిర్వహణలో కీలకపాత్ర పోషించిన నారా లోకేష్ గారికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన ప్రత్యేక ధన్యవాదాలు.పాలనా వికేంద్రీకరణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుంది. ప్రపంచమంతటా కూడా విశాఖపట్నం ఎక్కడ అని చూసే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ గార్లదే. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని భారీ పరిశ్రమలు రాబోతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

## టిడిపి యువ నాయకులు మాలెపాటి భాను చందర్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది.



**అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాలెపాటి రవీంద్ర నాయుడు గారి తనయుడు,తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాలెపాటి భానుచందర్ గారి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. మాలెపాటి సుబ్బానాయుడు గారు హాస్పటల్ లో చికత్స పొందుతున్న తరుణంలో ఆ కుటుంభలో ఇటువంటి విషాదం చోటుచేసుకోవడం దురదృష్టకరం. భాను చందర్ గారి మృతితో తెలుగుదేశం పార్టీ ఒక యువనాయకుడిని కోల్పోయింది.వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూర్చాలని,వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటూ, వారి మృతికి సంతాపం తెలియచేస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. చేజర్ల వేంకటేశ్వర రెడ్డి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి

## "ఆకాశాన్ని అంటుతున్న సోమిరెడ్డి అవినీతి"




**అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, ఎర్రబల్లి గ్రామంలో విచ్చలవిడిగా గ్రావెల్ దోపిడీ చేసిన సోమిరెడ్డి ముఠా అనధికారికంగా, అతి ఎక్కువగా గ్రావెల్ తరలించడంతో, గుంతల మయంగా మారిన భూములు. ఎక్కడ ప్రమాదం సంభవిస్తుందోనని పిల్లలను బయటకు పంపాలన్నా, భయంతో భీతిల్లుతున్న గ్రామ ప్రజలు. గ్రామస్తులు అడ్డుకోవడంతో కేసులు పెడతామని బెదిరించి, యథేచ్ఛగా గ్రావెల్ తరలించేందుకు సహకరించిన పొదలకూరు పోలీసులు. పోలీసుల అండదండలతో రెచ్చిపోతున్న సోమిరెడ్డి గ్రావెల్ మాఫియా. ఎటువంటి అనుమతులు లేకున్నా, అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నా, ఏమి పట్టించుకోకుండా, చోద్యం చూస్తున్న రెవిన్యూ, మైనింగ్, పోలీసు శాఖలకు చెందిన అధికారులు. జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు తక్షణమే జోక్యం చేసుకొని, విచారణ జరిపి అక్రమ గ్రావెల్ కు అందదండలు అందించిన అధికారులతో పాటు, పొదలకూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్, సబ్ ఇన్స్ పెక్టర్ లపై చర్యలు చేపట్టాలని గ్రామస్తుల వినతి.

## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హిమాన్షు శుక్ల



**అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**తల్లిదండ్రుల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలి పర్యావరణహిత దీపావళి జరుపుకోవాలని సూచన జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. పర్యావరణహితం కోసం పెద్దపెద్ద శబ్దాలు, కాలుష్యం వెదజల్లే టపాసులు కాకుండా వెలుగుదివ్వెలు విరజిమ్మే టపాసులు కాల్చాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంధకారంపై వెలుగు సాధించిన పండుగ దీపావళి స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఈ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలు, వెలుగుదివ్వెల కాంతులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జేసీ ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో వైసిపి పాలనలో కుదలైన పారిశ్రామిక రంగం కూటమి పాలనలో కుదురుకుంటుంది...

చంద్రబాబు ,లోకేష్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ.

నాడు టిడిపి ప్రభుత్వం తెచ్చిన మైక్రోసాఫ్ట్ తో హైదరబాద్ రూపురేఖలు మారితే,నేడు గూగుల్ డేటా సెంటర్ వలన విశాఖ రూపురేఖలు మారనున్నాయి...!

అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా అన్ని ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం..!

రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు,పరిశ్రమలు చూసి జీర్ణించుకోలేక వైసిపి వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారు....!



**కోవూరు అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** కోవూరు లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ....2019-24 మధ్య వైసిపి పాలనలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కుదేలైంది .నాటి వైసిపి పాలకుల నిర్వాకం వలన రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నది.అంతకు ముందు టిడిపి పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి చేసుకొన్న ఒప్పందాలను రద్దు చేయడం, పారిశ్రామిక వేత్తలను వేధించడం వలన పరిశ్రమలు అన్ని పక్క రాష్ట్రాలకు తరలిపోయి రాష్ట్రంలో పారిశ్రామిక రంగం కుదేలైంది.వైసిపి నాయకులు వేధింపులతో అమరరాజ, లూలు,ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జాకీ లాంటి అనేక ప్రసిద్ధి సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయి.దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు కూడా తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తల చుట్టూరు తీరుగుతుంటే, మన రాష్ట్రంలో ఆనాటి వైసిపి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల పై కక్ష పూరిత చర్యలకు దిగి,పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం వదిలి పోయేవరకు వెంట పడి వేధించారు.మరలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గారు దేశ విదేశాల్లో తిరిగి అనేక మంది పారిశ్రామిక వేత్తలను కలసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.వీరిద్దరి కృషి ఫలితంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి అనేక మంది ముందుకు వస్తున్నారు.ఈ17 నెలల కూటమి ప్రభుత్వం లో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.అదే విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ ను రాష్ట్రానికి తీసుకొచ్చారు.నాడు చంద్రబాబు కృషితో వచ్చిన మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చితే, నేడు గూగుల్ డేటా సెంటర్ వలన విశాఖపట్నం రూపురేఖలు మరబోతున్నాయి.చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తుంది.అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా అన్ని ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుంది. విశాఖపట్నం కు ఐటి కంపెనీలు తీసుకురావడంతో పాటు, అమరావతిలో క్వాంటం వ్యాలిని తీసుకొస్తున్నారు రాయలసీమలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజక్టు లకు ప్రాధాన్యత ఇస్తున్నారు.కూటమి పాలనలో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలు చూసి జీర్ణించుకోలేక వైసిపి వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారు.ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# చిరు వ్యాపారులకు, తిప్పి రెడ్డి భరత్ రెడ్డి దీపావళి కానుక.





హైదరాబాద్ మధురానగర్ లో చిరు వ్యాపారులతో టి ఎన్ ఆర్ ఫ్యామిలీ దీపావళి సంబరాలు..!

**వింజమూరు అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** వింజమూరు మాజీ జడ్పిటిసి సభ్యులు,శ్రీ తిప్పిరెడ్డి నారపరెడ్డి, ఆయన కుమారుడు తిప్పి రెడ్డి భరత్ రెడ్డి హైదరాబాదులోని మధురానగర్ లో ఉన్న చిరు వ్యాపారులకు దీపావళి కానుక అందజేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వన్ ఇండియా, వన్ విలేజ్, దీనదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత తిప్పిరెడ్డి భరత్ రెడ్డి తో కలిసి సంబరాలు నిర్వహించారు. చిరు వ్యాపారులతో కలిసి కాకర్స్ కాల్చడం తో పాటు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అందరికీ, కాకర్స్ టపాసులతోపాటు, పిండి వంటలు చేసుకునేందుకు, గోధుమ పిండి కూడా అందజేశారు. ఈ సందర్భంగా తిప్పిరెడ్డి నారపరెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వింజమూరులోని జి బి కే ఆర్ ఎస్ టి కాలనీలో దీపావళి సంబరాలు నిర్వహించే వారిమని ఈ ఏడాది అందుబాటులో లేనందున, స్వగ్రామంలో చేయలేక హైదరాబాదులో చేశామని తెలిపారు. పేదవారిని ఆదుకునేందుకే తండ్రి కొడుకులం ఇద్దరం చారిటబుల్ ట్రస్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ట్రస్టు ద్వారా అనేక మందిని ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పిరెడ్డి ఆ యుత్, తిప్పిరెడ్డి హాసిని, సన్నీ తదితరులు ఉన్నారు.

# డిజిటల్ అరెస్టులు-ఈ డబ్బున్నవాళ్లు తెలివిగలవాళ్లు కాదు అదృష్టవంతులే

**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను డిజిటల్ అరెస్టు పేరుతో సైబరీ నేరగాళ్లు ట్రాప్ చేసి కోటికిపైగా కొట్టేశారు. ఈ మేరకు ఆయన స్వయంగా ఫిర్యాదు చేశారు.ఈ మోసం గురించి విని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే కొద్దిరోజులుగా డిజిటల్ అరెస్టు మోసాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. స్వయంగా ప్రధాని మోదీ ఈ మోసాల బారిన పడవద్దని. మన చట్టంలో అలాంటివి లేవని చెప్పారు. ఎవరో పెద్దగా ఏమీ తెలియని వారు భయపడ్డారంటే అర్థం ఉంది కానీ అన్నీ తెలిసి, ప్రజాప్రతినిధులుగా ఉన్న వారు ఇలా మోసం పోవడం అంటే ఏమనుకోవాలి? సైబర్ నేరగాళ్లు ఇటీవల కొత్త పద్దతులతో ప్రయత్నిస్తున్నారు. నేరుగా పోలీస్ స్టేషన్ సెటప్ వేసుకుని పూర్తి స్థాయి యాక్టర్లతో రంగంలోకి దిగుతున్నారు. వారికి ఏ విధంగా ఫోన్ నెంబర్లు, సమాచారం చేరుతుందో ఎవరికీ తెలియదు. కానీ మొత్తం సమాచారంతోనే నేరాలు చేస్తున్నారు. పుట్టా సుధాకర్ యాదవ్ చదువులేని వ్యక్తేం కాదు. ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త. ఆయనకు చాలా అంశాలపై అవగాహన ఉంటుంది. అయినా ఆయనను బురిడీ కొట్టించారు. కానీ పుట్టా సుధాకర్ యాదవ్ వారి కన్నా ఒక అడుగు ముందుకు ఆలోచించాల్సి ఉంది. తాను ప్రజా ప్రతినిధినని, ఏమైనా ఉంటే నేరుగా తేల్చుకుంటానని చెప్పాల్సింది. ఆ ధైర్యం ఆయన చేయలేకపోయారు. పుట్టా సుధాకర్ యాదవ్ బయట పడ్డారు కానీ. ఇలా మోసపోయిన చాలా మంది బయటపడలేకపోతున్నారు. కోట్లు పోగొట్టుకుని మౌనంగా రోదిస్తున్నారు. ఈ డిజిటల్ అరెస్ట్ అనేది ఓ ప్లాన్ మాత్రమే. ఇప్పుడు వారు కోర్టుల సెటప్‌లు కూడా వేస్తున్నారు. హనీ ట్రాప్‌లు చేస్తున్నారు.ఇలాంటి వాటి బారిన పడి ఎంతో మంది ధనవంతులు మోసపోతున్నారు. అది కూడా కోట్లలో..పరువు పోతుందన్న భయంతో ఎక్కువ మంది బయటపడటం లేదు.లోపలే కుమిలిపోతున్నారు. అందుకే ఏదో సినిమాలో డైలాగ్ చెప్పినట్లుగా. డబ్బున్న వాళ్లంతా తెలివిగలవాళ్లు కాదు.. అదృష్టవంతులే!




## దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాల వెలుగులు నింపాలి




**అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఫరూక్ జాగ్రత్తలు పాటించి పర్యావరణ హిత దీపావళి జరుపుకోవాలని విజ్ఞప్తి రాష్ట్ర ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా మంత్రులు ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐకమత్యం, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం మరోసారి వెలుగులదివ్వెలా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని మంత్రి ఆనం అన్నారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు చాలా అప్రమత్తంగా వుండాలని మంత్రి సూచించారు. పెద్దపెద్ద శబ్దాలు చేసే బాణాసంచా కాకుండా వెలుగుపువ్వుల పర్యావరణహిత దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

## ముమ్మరంగా సాగుతున్న వైసిపి కోటి సంతకాల సేకరణ



**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఈరోజు ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్ లో ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారము పంచాయతీలోని వైఎస్సార్సీపి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయంతో సంతకాలు తీసుకోవలసినదిగా అక్కడికి విచ్చేసిన వైయస్సార్సీపి నాయకులకు క్లుప్తంగా వివరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి అలాగే ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సాన బోయిన శేఖర్ యాదవ్. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ముఖ్య నాయకులు పంచాయతీ ముఖ్య నాయకులు పంచాయతీ లోగల వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి యువ నాయకులు మాలెపాటి భాను చందర్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది.....



**నెల్లూరు అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాలెపాటి రవీంద్ర నాయుడు గారి తనయుడు,తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాలెపాటి భానుచందర్ గారి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.మాలెపాటి సుబ్బానాయుడు గారు హాస్పటల్ లో చికత్స పొందుతున్న తరుణంలో ఆ కుటుంభలో ఇటువంటి విషాదం చోటుచేసుకోవడం దురదృష్టకరం.భాను చందర్ గారి మృతితో తెలుగుదేశం పార్టీ ఒక యువనాయకుడిని కోల్పోయింది.వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూర్చాలని,వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటూ, వారి మృతికి సంతాపం తెలియచేస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను

## స్కాలర్ షిప్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.




**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** రెడ్ల కళ్యాణ మండపం నందు రెడ్డి సేవా సంఘం 24 వ వార్షికోత్సవం సందర్భంగా రెడ్డి కులస్తులందరికీ 16 లక్షల రూపాయల స్కాలర్ షిప్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ళ నారాయణరెడ్డి, రెడ్డి సేవా సంఘం ప్రెసిడెంట్,సభాధ్యక్షులు డాక్టర్ డి.నాగదస్తగిరి రెడ్డి,గౌరవ అధ్యక్షులు ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వై.వి.రామమునిరెడ్డి, రెడ్డి సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ డి. రామిరెడ్డి,ఎస్. రాంప్రసాద్ రెడ్డి వి. ఐ. టి కర్ణాటక యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోగటం బాల వీరారెడ్డి,డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జి.రాజగోపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి,ఎంపీటీసీ గురివి రెడ్డి,రెడ్డి సేవా సంఘం కమిటీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత దీపావళి మనందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి




**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** భవిష్యత్తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని, కాలుష్య రహిత ప్రకృతిని అందించాలంటే దీపావళి రోజున కొన్ని జాగ్రత్తలు, నియంత్రణలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి సందర్భంగా పటాకులు కాల్చడం వల్ల వాయు కాలుష్యం స్థాయి పెరుగుతోందన్న విషయాన్నీ ప్రతి ఒక్కరూ ఆలోచించి మనందరి బాధ్యతగా విధిగా కొన్ని విధానాలను, అనుసరించాలన్నారు. అనుసరించాల్సిన విధానాలు పర్యావరణ హితమైన గ్రీన్ టపాసులనే వాడాలి. సాధ్యమైనంత వరకు ఎక్కువ పొగ, ఎక్కువ శబ్దం వచ్చేవాటికి దూరంగా ఉండాలి.వెలుగులు జిమ్మే మతాబులు, చిచ్చు బుడ్లను ఎంచుకోవాలి. అర్ధరాత్రి దాకా కాకుండా కొంత సమయానికే మనల్ని మనం నియంత్రించుకోవాలి. టపాసులను బడ్జెట్ను సగానికి సగం కోత పెట్టుకుంటే పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాం.మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె దీపాలే శ్రేష్ఠం. అవే మంగళకరం, శుభప్రదం అని గమనించాలి. తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించాలి. టపాసులు కాల్చేటపుడు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి. దగ్గరుండి కాల్పించాలి. సిల్క్ లేదా పట్టు దుస్తులను టపాసులను కాల్చేటపుడు వాడకూడదు. కాటన్ దుస్తులను మాత్రమే వాడాలి. ఇరుకు రోడ్లు, బాల్కనీల్లో కాకుండా, కాస్త విశాలమైన ప్రదేశాల్లో టపాసులు కాల్చుకోవాలి. టపాసులు కాల్చుకోవడం అయిపోయిన తరువాత,చేతులను,కాళ్ళు, ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. ఇంట్లో శిశవులు, చిన్న పిల్లలు ఉంటే శబ్దాలు విని భయపడకుండా చూసుకోవాలి. శీతాకాలం, పైగా కాలుష్యంతో శ్వాస కోస సమస్యలొచ్చే ప్రమాదం ఉంది. అందుకే అందరూ విధిగా మాస్క్ లను ధరించాలి. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఇంట్లో అత్యవసర వైద్య కిట్టును అందుబాటులో ఉంచుకోవాలి. అనంతరం వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఇంటి కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. సౌకర్యం ఉన్నవారు ఇంట్లో గాలి నాణ్యతకోసం ఎయిర్ ప్యూరిఫైయర్ను ఉపయోగించండి. వాయు కాలుష్యం ఇంట్లోని గాలిపై కూడా ప్రభావం చూపుతుంది. దీపావళి సందర్భంగా అధిక స్థాయి కాలుష్యం కారణంగా శ్వాస తీసుకోవడంలో సమస్యలు తలెత్తుతాయి. పుష్కలంగా నీరు త్రాగాలి. కాలుష్యం ప్రభావం కనపించకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పౌష్టికాహారాన్ని తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలి.

## వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ను విజయవంతం చేయండి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కుడేరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ, అనుబంధ విభాగం అధ్యక్షులు, మెంబర్లు, అన్నిగ్రామ పంచాయతీ ల ప్రజా ప్రాతినిధుల కు మా నమస్కారం ఈ రోజు జరగబోయే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి ఈ కార్యక్రమం కు హాజరుకానున్న ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి యువ నాయకుడు ప్రణయ్ రెడ్డి ఉరవకొండ నియోజకవర్గ పరిశీలకులు తాడిపత్రి రమేష్ రెడ్డి అనంతపురం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి మరియు వజ్ర భాస్కర్ రెడ్డి పాల్గొంటారు.కావున కుడేరు మండల కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు అన్ని గ్రామ పంచాయతీలు ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ కమిటీ సభ్యులు మండల పార్టీ కమిటీ సభ్యులు మండల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ మెంబర్లు జిల్లా కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సభ్యులు వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు రేపు ఉదయం 10 గంటలకు ఉరవకొండలో పార్టీ ఆఫీస్ కు చేరుకొని ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పార్టీ తలపెట్టిన కోటి సంతకాల కార్యక్రమం పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు 28వ తేదీ నియోజకవర్గ కేంద్రంలో ప్రదర్శన (ప్రభుత్వ ఆధ్వర్యంలోని 17 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసే కుట్రలకు వ్యతిరేకంగా) అజెండాగా ఉంటుంది సకాలంలో సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు పత్రిక విలేకరులకు తెలిపారు.స్థలం ఉరవకొండ వీరశైవ కళ్యాణమండపం అని తెలిపారు.


## పత్రికా స్వేచ్ఛ మీద కూటమి ప్రభుత్వం దాడిని వ్యతిరేకిద్దాం:

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి. సురేష్



**గుంతకల్లు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాక్షి పత్రిక, మీడియా మీద పోలీసుల ద్వారా తీవ్ర వేధింపులకు గురి చేయడం జరుగుతున్నది. మొలకల చెరువు ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం,బెల్టు షాపు గురించి సాక్షి పత్రికలలో రోజు కథనాలు రావడంతో కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేక పోలీసుల ద్వారా సాక్షి కార్యాలయాల మీద తనిఖీలు చేయిస్తూ వేధిస్తూ,సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టుల పైన అక్రమ కేసులు బనాయించి వేధింపు లకు గురి చేయడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి.సురేష్ తీవ్రంగా ఖండించా రు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పోలీస్ శాఖను ఉపయోగించుకుంటూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించి భావ ప్రకటన స్వేచ్ఛ అడ్డుకుం టూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నియంతృత్వ పరిపాల నను కొనసాగించడం జరుగు తున్నదని,అభివృద్ధి,సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీలకు,రాజధాని నిర్మాణం గురించి తప్ప మరే విషయా లు రాష్ట్ర ప్రభుత్వం చర్చించ డం లేదు.ప్రభుత్వ వైఫల్యా లను సాక్షి పత్రిక ఎత్తిచూపు తూ ఉండడంతో వాటిని కూటమి ప్రభుత్వం స్వీకరించి సరిదిద్దుకొని ప్రజలకు మంచి పరిపాలన అందించే విధంగా ఉండాలి కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహంకారంతో ప్రభుత్వ విధానాలను ఎత్తి చూపిన వారిని , ప్రభుత్వాన్ని ప్రశ్నించి న వారిని కూటమి ప్రభుత్వం తీవ్ర వేధింపులు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ జైలకు పంపించడం జరుగుతు న్నది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన విధానాలను మానుకోకుంటే పెద్ద ఎత్తున ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గుత్తి పట్టణానికి చెందిన చంద్రగిరి రాధా ను వైసీపీ మహిళ జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా నియామకం



**గుత్తి ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 19** అనంతపురం జిల్లా గుత్తి మండలం సురసింగనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మహిళ నాయకురాలు కు జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా చంద్రగిరి రాధా నియమించారు ఈ మేరకు వైఎ స్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదే శాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ చంద్రగిరి రాధా యాదవ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో వైయస్ జగన్ జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా ఈ పదవి ఇచ్చారన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి గారికి అనంతపురం జిల్లా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి గారికి రాష్ట్ర మహిళ వైస్ చైర్ పర్సన్ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అదేవిధంగా నేను రాబోవు కాలంలో 2029 ఎలక్షన్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మరల సీఎం చేయడానికి నా వంతు కృషి చేస్తానని అదేవిధంగా నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అలాగే అలాగే వైసిపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తానని ప్రతి ఒక వైసీపీ నాయకుల్ని నాయకురాలకు కార్యకర్తలను కలుపుకొని పార్టీ కోసం పని చేస్తానని వారు పేర్కొన్నారు

## డ్రోన్ తో గాలింపు- బహింగంగా మద్యం సేవిస్తున్న 19 మంది మందుబాబులు అరెస్ట్.



**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప జిల్లాఎస్పీ నచికేత్ విశ్వనాథ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు డీఎస్పీ శ్రీమతి పూతి భావన నేతృత్వంలో ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు డ్రోన్ సాంకేతికత ను ఉపయోగించి బహిరంగంగా మద్యం సేవించే ప్రాంతాలపై ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు.ప్రొద్దుటూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణ్ అధ్వర్యంలో డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా ప్రొద్దుటూరు టౌన్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ముఖ్యంగా రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో, దొరసాని పల్లి,రెండు కొళాయిలు మరియు ఖాళీ రియల్ వెంచర్ల లో క్షుణ్ణంగా గాలించి ,బహిరంగంగా మద్యం సేవిస్తున్న సమూహాలను గుర్తించి, అ ప్రాంతాల్లో మద్యం సేవిస్తూ అల్లరి చేస్తున్న 19 మంది మందుబాబులను అరెస్ట్ చేయడమైనది. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే అనుచిత చర్య అని, మద్యం సేవించిన వ్యక్తులు త్రాగిన మైకంలో గొడవలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, ఇకపై బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీమతి భావన హెచ్చరించారు. ఈ డ్రోన్ ఆపరేషన్ లో ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై లు అరుణ్ రెడ్డి,కె.సి.రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కన్వీనర్ ఉండేలా గురువారెడ్డి .

తల్లిదండ్రుల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

పర్యావరణహిత దీపావళి జరుపుకోవాలని సూచన..!



**నెల్లూరు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నియోజకవర్గ ప్రజలందరికీ టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ ఉండేల గురువారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. పర్యావరణహితం కోసం పెద్దపెద్ద శబ్దాలు, కాలుష్యం వెదజల్లే టపాసులు కాకుండా వెలుగుదివ్వెలు విరజిమ్మే టపాసులు కాల్చాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంధకారంపై వెలుగు సాధించిన పండుగ దీపావళి స్ఫూర్తితో మండల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఈ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని గురువారెడ్డి ఆకాంక్షించారు.

## పిల్లలు జాగ్రత్త... జాగ్రత్త.....




**నాయుడుపేట అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** దీపావళి పండుగను ఆనందంగా, ప్రమాదరహితంగా జరుపుకోవాలని తిరుపతి జిల్లా, నాయుడుపేట అర్బన్ సి.ఐ బాబి, ప్రజలకు విజ్ఞప్తి చేశారు..... టపాసులు పేల్చేటప్పుడు నిర్లక్ష్యం ప్రాణాంతకమవుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా సి.ఐ బాబి, మాట్లాడుతూ పిల్లలు,పెద్దల పర్యవేక్షణలో మాత్రమే టపాసులు పేల్చాలని, గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు, డీజిల్ వంటి ద్రవ ఇంధనాల దగ్గర టపాసులు కాల్చరాదని సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని, శబ్ద కాలుష్యం నియంత్రణ నిబంధనలు పాటించాలని తెలిపారు.అలాగే, అనుమతి లేకుండా టపాసుల దుకాణాలు లేదా గిడ్డంగులు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పండుగ సురక్షితంగా జరుగుతుంది అని తెలియజేశారు.

## దిన్నెపాడు గ్రామం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

వైఎస్ఆర్సిపి యువ నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్,19( ప్రజా జ్యోతి)** చీకట్లపై వెలుగు సాధించే విజయానికి చిహ్నంగా.. హిందువులు సంప్రదాయంగా దేశవ్యాప్తంగా దీపావళిని కన్నుల పండువగా చేసుకోవడం ఆనవాయితీ. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ యువ నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి గారు తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంటింటా దీపాలు రంగుల వెలుగుల దీపపు కాంతులు శుభాలకు ప్రతిరూపాలుగా కనువిందు చేసే దీపావళి పండుగ ఎన్ని కష్టాలు ఎదురైనా నిరాశ చెందకుండా ఎదురునిలిచి పోరాడి విజయం వైపు నడవాలనే సందేశాన్ని సమాజానికి అందిస్తుంది. ఈ పండుగ రోజు పిల్లలు పెద్దల సమక్షంలో యువత దుడుకుపాటు లేకుండా ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా ఈ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిప్పుతో చెలగాటం ఆడరాదని, తగు జాగ్రత్తలు పాటించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు.

## రైతులు బాధలు దృష్టిలో పెట్టుకొని

దిన్నెపాడు చెరువు కాలువ పరిశీలన

వైఎస్ఆర్సిపి యువ నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్,19 (ప్రజా జ్యోతి)** దిన్నెపాడు గ్రామం చెరువు కు పోయి నీరు కాలువ ను పరిశీలించిన యువ నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి చెరువుకు వర్షం ద్వారా కాలవలో 25% శాతం నీరు చెరువుతుందని చెరువు కింద భూమి కలిగిన రైతులకు తేమశాతం పెరిగి ఇంకిపోయిన భూముల్లో తేమ శాతం పెరుగుతు రైతులకు పశువుల మేతకు, ఉపయోగకరమని చెరువులో నీరు ఉండడంతో పశువులు, జీవాలు దాహం తీర్చడానికి ఉపయోగపడుతుందని, చెరువుకు చుట్టుపక్కల మామిడి తోటలో, కాలువకు చుట్టుపక్కల బోర్లు, బావులు, వీటన్నిటికీ నీరు శాతం పెరిగి, చనిపోయిన వృక్షాలు, పచ్చదనం చిగురించి రైతులకు ఉపయోగకరమైన చెరువుకు చుట్టుపక్కల ఉండే రైతులకు చాలా ఉపయోగమని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఏటూరి శ్రీనివాసులు, దామోదర్, మస్తాన్, మదన్మోహన్, ఆంజనేయులు, బాబు, సింహాద్రి, రాంబాబు, వెంకటరమణ, ధర్మ, చిట్టి బోయిన మోహన్ బాబు, వెంకటరమణ, రఘు, రతీఫ్, రమేష్, ఎల్లయ్య, సూరి తేజ , రోహిత్, హర్షణ్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళిని భద్రతగా, ఆనందంగా జరుపుకోండి

జిల్లా కలెక్టర్



**బాపట్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ప్రజలందరూ దీపావళి పండుగను సుఖసంతోషాలతో, సంప్రదాయపూర్వకంగా, భద్రతతో కూడిన వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ సూచించారు. దీపావళి సందర్భంగా పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులను పెద్దల పర్యవేక్షణలో ఉంచాలని, ప్రజా ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.పర్యావరణాన్ని కాపాడే విధంగా తక్కువ కాలుష్యాన్ని కలిగించే పటాకులు మాత్రమే ఉపయోగించాలని ప్రజలను కోరారు. విద్యుత్ దీపాలతో ఇళ్లను అలంకరించడం ద్వారా పండుగను మరింత సురక్షితంగా, ఆకర్షణీయంగా చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.దీపావళి పండుగ ఆనందాన్ని పంచుకుంటూ సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని, పేద కుటుంబాలు, నిరుపేద పిల్లలతో కూడా పండుగ సంతోషాన్ని పంచుకోవాలని జిల్లా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ం ఈ పండుగ ప్రతి ఇంటికి వెలుగులు, ఆనందం, అభ్యుదయాన్ని తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# 2003 డీఎస్సీ వారికి పాత పింఛను అమలుకు మంత్రి సత్యకుమార్ హామీ

: ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి.



**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన అందరికీ మెమో 57 అమలు చేసి పాత పెన్షన్ త్వరలో అమలు చేసే విధంగా ముఖ్యమంత్రితో చర్చిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చినట్లు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములుపేట లోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం 2003 డీఎస్సీ ఉద్యోగులు తమకు పాత పింఛను అమలు విషయమై ఒంటేరు శ్రీనివాసులరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ శనివారం ఉండవల్లిలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మెమో 57 అమలు మీద ముఖ్యమంత్రికి వివరించి ముఖ్యమంత్రి చేత ప్రకటన ఇప్పించారని చెప్పారు . 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛను అమలు కోసం మంత్రివర్యులు సత్యకుమార్ కృషి చేస్తున్నారని చెప్పారు. అనంతరం ఆయన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో ఫోన్లో 2003 డీఎస్సీ ఫోరం సభ్యులతో మాట్లాడించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్ మీటింగ్ మొదలు అయ్యే ముందు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తనని కలిసి మెమో 57 అమలు చేయాలని వివరించడం, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి ఇచ్చిన లేఖను ముఖ్యమంత్రి సర్క్యులేట్ చేసిన అంశాన్ని గుర్తు చేయడం ఈ అంశం మీద ముఖ్యమంత్రికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్ మీటింగ్ లో ప్రత్యేకంగా వివరించి, సుప్రీం కోర్టు తీర్పు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉత్తర్వులు, ఇతర పదిహేడు రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాన్ని ముఖ్యమంత్రికి తెలియజేశారని వివరించారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సాను కూలంగా స్పందించి ఆయన సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు త్వరలో మెమో 57 ను అమలు చేస్తామని పత్రికా ముఖముగా చెప్పడం జరిగిందని, అలానే మరో నెలలో దీని మీద మంత్రివర్గ ఉపసంఘంతో చర్చిస్తామనీ ఆయన వివరించారు. తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, గ్రూప్ ఆఫ్ మినిస్టర్ లకు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి లకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి, ఏపిసిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్సార్ వెంకట జనార్ధన రెడ్డి, 2003 డీఎస్సీ ఫోరం సభ్యులు రిజ్వాన్ అలీ, కురుకుటి సుధాకర్, సునీత, షరీఫ్, రామి రెడ్డి, చంద్రకళ, మహేశ్వర రెడ్డి, గురు స్వామి, ఎం పుల్లయ్య, గురు ప్రసాద్, బాల జోజప్ప, సంజీవరాయుడు, సంజీవ్ రెడ్డి, రామ కృష్ణ, భాస్కర్ రెడ్డి, దస్తగిరి, రిటైర్డ్ పిడి తిరుపాల్ రెడ్డి, సుబ్బా రెడ్డి , జహీర్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు తుమ్మలగుంటలో నరకాసురవధ.

**20 అడుగుల ఎత్తు, రూ.2 లక్షల టపాకాయలు**

**10 మంది కార్మికులచే సిద్ధమవుతున్న నరకాసురుని ప్రతిమ**



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రతి ఏటా నరక చతుర్దశి రోజున తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అత్యంత వైభవంగా నిర్వహించే నరకాసుర వధకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత మూడు రోజులుగా పది మంది కార్మికులు తయారు చేసిన నరకాసురుని ప్రతిమ అందరినీ ఆకట్టుకుంటోంది. 20 అడుగుల ఎత్తు, అందులో 2లక్షల టపాకాయలను అమర్చి ప్రత్యేకంగా తయారు చేశారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నరకచతుర్ధశి రోజున నరకాసుర వధను అత్యంత వేడుకగా నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఈ ఏడాది కూటమి ప్రభుత్వ రాజకీయ కక్షలో భాగంగా చెవిరెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేసి విజయవాడ జైలులో నిర్బంధించారు. 125 రోజులుగా ఆయనను ప్రజల మధ్యకు రానీయకుండా జైలు గోడలు మధ్యన నిర్భందించడంతో ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు ఆ బాధ్యతను పంచుకున్నారు. ఆలయం వద్ద జరిగే ఏ కార్యక్రమాన్ని వదిలిపెట్టకుండా నిర్విఘ్నంగా పూర్తి చేస్తున్నారు. ఇటీవల జరిగిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సైతం అత్యంత వేడుకగా పూర్తి చేయడమే అందుకు నిదర్శనం. తాజాగా సోమవారం సాయంత్రం జరిగే నరకాసురవధ కార్యక్రమానికి అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇప్పటికే బొమ్మ తయారీ పనులు పూర్తవడంతో ఆ పనులను ఆదివారం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పర్యవేక్షించారు. నరకచతుర్ధశి పర్వదినాన సోమవారం సాయత్రం 5.30గంటలకు ప్రారంభమయ్యే నరకాసుర వధను తిలకించడానికి తుమ్మలగుంట గ్రామస్తులతో పాటు తిరుపతి నగరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గం నుంచి కూడా జనం అక్కడకు చేరుకునే అవకాశం ఉన్నందున పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నరకాసురవధ చేసే క్రమంలో నరకాసురుని ప్రతిమలో అమర్చియున్న టపాకాయలు పేలుతున్న క్రమంలో ఎవ్వరికీ అపాయం కలగుకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆలయ సిబ్బందికి సూచించారు.

## తిరుపతిలో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ దందాలపై

౹ జేబీ శ్రీనివాస్



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుపతి నగర రాజకీయ వాతావరణంలో శనివారం ఉదయం ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ నుంచి వచ్చిన డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ దందాలు తిరుపతిలో అధికమవుతున్నాయి అంటూ , టిడిపి యువ నాయకుడు జేబీ శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు."పదవుల కోసం వలస వచ్చి ప్రజల ను తీవ్రంగా ఇబ్బందులు పెడుతూ దందాలు చేస్తూ ఉంటే మేము వాటిని చూస్తూ ఊరుకోము . తిరుపతి ప్రజలు గత ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులు నుంచి విముక్తి చెందడానికి కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే మీలాంటి చీడపురుగులు అక్కడ వైసీపీ పార్టీలో పదవులు అనుభవిస్తూ ప్రజలను పట్టిపీడిచారని మిమ్మల్ని అధికారం నుంచి ఊడ కొట్టారు వైసీపీ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తరువాత కొంతమంది మీలాంటి వ్యక్తులు వలస వచ్చి అధికారం ఏ వైపు ఉంటే ఆ వైపు మీరు అధికారాన్ని చలాయిస్తూ ప్రజలను మళ్లీ తీవ్రంగా ఇబ్బందులు పెడుతూ లంచాలు దండుకుంటూ ఉంటే ,నేను చూస్తూ ఊరుకోను," అంటూ జేబీ శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఈ ఘటన తర్వాత ఇద్దరి మధ్య మాటల యుద్ధం తీవ్రంగా కొనసాగి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది, అధికార దుర్వినియోగా చేస్తున్న డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ను నిలదీసిన జేబీ శ్రీనివాస్ ధైర్యసాహసలు స్థానిక ప్రజల్లో ప్రశంసలు అందుకుంటోంది ."ప్రజల పక్షాన నిలబడే ధైర్యవంతుడు జేబీ శ్రీనివాస్" ౹ సాగర్ బచ్చు ఈ సంఘటనపై స్పందించిన టిడిపి యువ నాయకుడు సాగర్ బచ్చు మాట్లాడుతూ ౹"తిరుపతిలో కూటమి నాయకులు ఎంతోమంది ఉన్నా ప్రజల కోసం పని చేసే ఒక్క నాయకుడు కనిపించడం లేదు. పదవుల కోసం పోటీపడేవారు ఉన్నారు కానీ ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుండే వారు ఎవరూ లేరు, పదవి లేకపోయినా ప్రజల కోసం పోరాడే జేబీ శ్రీనివాస్ లాంటి యువ నాయకులు టిడిపికి అవసరం," అని అన్నారు."డిప్యూటీ మేయర్ స్థాయి వ్యక్తిని నడిరోడ్డుపైన నిలదీసి ధైర్యంగా స్పందించడం సులభం కాదు. అది జేబీ శ్రీనివాస్ లాంటి నిజాయితీ గల, ప్రజల పక్షాన ఉన్న వ్యక్తి ధైర్యం. ఇటువంటి యువ నాయకులను పార్టీ గుర్తించి భవిష్యత్తులో మంచి పదవులు ఇవ్వాలి. ప్రజల అండతో ఎదిగే నేతలే పార్టీకి బలం," అని అన్నారు. ఈ సంఘటనతో తిరుపతి నగర రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైందని, జేబీ శ్రీనివాస్ ప్రజా మనసులను గెలుచుకున్నారని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . ప్రజల పక్షాన నిలబడి, అధికార దందాలకు గట్టి సమాధానం ఇచ్చిన ఆయన చూపిన ధైర్య సాహసాలు టిడిపి యువతకు స్పూర్తిగా మారింది. తిరుపతిలో రాజకీయ నాయకత్వం అంటే కేవలం పదవి కాదు, ప్రజల కోసం నిలబడే ధైర్యం ౹ అది జేబీ శ్రీనివాస్ నిరూపించారు

## టపాసుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ఐ శివ కృష్ణారెడ్డి...



**సీతారాంపురం అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలో దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ కేంద్రాలను ఆదివారం స్థానిక ఎస్సై శివ కృష్ణారెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టపాసుల కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు. టపాసాలు విక్రయించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వచ్చే ప్రజలు కూడా జాగ్రత్తగా కొనుగోలు చేసుకుని తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. టపాసులు కేంద్రం వద్ద నిప్పుకు సంబంధించిన వంటి వస్తువులు ఏమి ఉండకూడదని ప్రతి విక్రయ కేంద్రం వద్ద ఆక్సిజన్ సిలిండర్ ఉంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విక్రయాలకు వెళ్లే ప్రజలు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఉందని ఆయన తెలిపారు.

## మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన....

**సీతారామపురం టీడీపీ మండల యువత కన్వీనర్ పసుపులేటి వికాస్ బాబు ( విక్కి)...!**



**సీతారామపురం అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)**మండల ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని సీతారామపురం టిడిపి మండల యువత కన్వీనర్ పసుపులేటి వికాస్ బాబు ( విక్కి) ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐకమత్యం, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం మరోసారి వెలుగులదివ్వెలా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి మరియు కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి మరువలేనిదని ఆయన అన్నారు.

## సీతారామపురం మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ...!

**టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు ...!**



**సీతారామపురం అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** తల్లిదండ్రుల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలి పర్యావరణహిత దీపావళి జరుపుకోవాలని మండల ప్రజలందరికీ టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. పర్యావరణహితం కోసం పెద్దపెద్ద శబ్దాలు, కాలుష్యం వెదజల్లే టపాసులు కాకుండా వెలుగుదివ్వెలు విరజిమ్మే టపాసులు కాల్చాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంధకారంపై వెలుగు సాధించిన పండుగ దీపావళి అని తెలిపారు అలాగే మండలంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఈ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాల వెలుగులు నింపాలి..!

**నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి..!**

**జాగ్రత్తలు పాటించి పర్యావరణ హిత దీపావళి జరుపుకోవాలని విజ్ఞప్తి..!**



**నెల్లూరు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 19:** రాష్ట్ర ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని వింజమూరు టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా నరసారెడ్డి ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐకమత్యం, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. మన రాష్ట్రం మరోసారి వెలుగులదివ్వెలా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ కృషి మరువలేనిదని గూడా నరసారెడ్డి అన్నారు.ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు చాలా అప్రమత్తంగా వుండాలని ఆయన సూచించారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మేకపాటి మాల్యాద్రి నాయుడు..

**.బిజెపి కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా మాజీ. ఉపాధ్యక్షుడు**



**దుత్తలూరు అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారినాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక.కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడి, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ మరియు. భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని మేకపాటి మాల్యాద్రినాయుడు పేర్కొన్నారు.ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు మాల్యాద్రి నాయుడు తెలిపారు.టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నట్లు బిజెపి నెల్లూరు జిల్లా కిసాన్ మోర్చా మాజీ. ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు తెలిపారు.

# ఘనంగా రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం...

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** రేణిగుంట మండలంలో నూతనంగా ఏర్పాటైన రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయం ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్టీవీ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఏబీఎన్ భాగ్య రాజు తొలి పూజలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి, ప్రెస్ క్లబ్ నాయకులు, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర వివిధ పార్టీల మండల నాయకులు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్, భాగ్య రాజ్ మాట్లాడుతూ రేణిగుంట లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం నూతన అసోసియేషన్ కార్యవర్గం కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య, ప్రమాద భీమా, ఇంటి స్థలాలు, ఇతర లబ్ధి చేకూరే విధంగా అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు. మా ఆహ్వానాన్ని మన్నించి కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ నూతన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కి తిరుపతి ప్రెస్ క్లబ్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో




తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు నేతాజీ, మబ్బు నారాయణరెడ్డి,విజయ్ యాదవ్, రవి, శంకరయ్య, శ్రీకాళహస్తి గిరి, ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సురేంద్ర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివమూర్తి, టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోవతి, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు గంగారి రమేష్, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేష్, బిజెపి నాయకులు వేణు ముదిరాజ్, రాజా రాయల్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్ప నాదన్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు సూరి రాయల్, ఎం జి రెడ్డి, నాథ ముని రెడ్డి, కన్నా రెడ్డి, మేరీ, సిటీ సుబ్రహ్మణ్యం, కొరియర్ రవి, దినేష్, కిరణ్, భాస్కర్ రెడ్డి, సుమన్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మాలేపాటి భానుచందర్ నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు..





**సుదీర్ఘ భవిష్యత్తు ఉన్న భానుచందర్ పిన్న వయసులోనే తనువు చాలించడం అత్యంత బాధాకరం..!**
**మాలేపాటి భానుచందర్ ప్రార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**
**భానుచందర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**దగదర్తి అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** కావలి మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు దగదర్తి తెలుగుదేశం పార్టీ యువ నేత మాలేపాటి భానుచందర్ నాయుడు ఆకస్మిక మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటుని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం దగదర్తి లోనే మాలేపాటి రవీంద్ర నాయుడు నివాసంలో, ఉన్న మాలేపాటి భానుచందర్ నాయుడు భౌతిక కాయానికి పూలమాలవేసి ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘ భవిష్యత్తు ఉన్న భానుచందర్ నాయుడు ఇలా చిన్న వయసులోనే తనువు చాలించడం అత్యంత బాధాకరం అన్నారు. ఆయన మృతి పార్టీకే కాకుండా వ్యక్తిగతంగా తీరని లోటు అని స్నేహశీలి, మృదువు స్వభావి అయిన ఇక లేడు అన్న వార్త జీర్ణించుకోలేక పోతున్నాను అన్నారు. భానుచందర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ వెంట పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, ఆత్మకూర్ మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మణ్ నాయుడు, వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు కాకర్ల వెంకట్ ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, కలిగిరి మండల కన్వీనర్, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రైతు అధ్యక్షులు బొల్లినేని రామారావు, సీనియర్ నాయకులు మునగాల తిరుమలరెడ్డి, కలిగిరి మండలం నాయకులు, మద్దసాని వెంకటేశ్వర్లు, బొజ్జ నరసింహులు, గంటా నరసింహులు, సొసైటీ చైర్మన్ అప్పలనాయుడు డైరెక్టర్ మధుసూదన్, మలినేని శ్రీనివాసులు నాయుడు, గంటా అశోక్, నల్లిపోగు నరసింహులు, చెరుకూరి శ్రీనివాసులు ,తదితరులు ఉన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,






**కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆదివారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. రాజపూడి గౌరీ శంకర్ ఫంక్షన్ హాల్ లో రాజపూడి గ్రామానికి చెందిన పట్టాని వారి ఓణీల ఫంక్షన్ కు హాజరై ప్రశాంతి, జ్యోతిలను ఆశీర్వదించారు. అనంతరం గోకవరం రోడ్డులోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో, కోడూరి వారి ఓణీల ఫంక్షన్ హాజరై జాహ్నవి ప్రియ ను ఆశీర్వదించారు. అనంతరం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న కొండ్రోతువారి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు హరికృష్ణ ఉమాదేవి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం పరిణయ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న నీలాద్రి రావు పేట కురుకూరి జడ్డి గారి కుమారుడు వివాహ రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, తోట రవి, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, భూపాలపట్నం ప్రసాద్ పాలచర్ల నాగేంద్ర చౌదరి, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, రాయి సాయి, మారిశెట్టి రాధా, కింగం రామకృష్ణ, కాట్రగడ్డ సురేష్, మారిశెట్టి గంగ, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, సాంబతుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళిని సంపూర్ణంగా, ఆరోగ్యంగా జరుపుకుందాం.

**ప్రభుత్వ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు హరిత టపాసులనే కాల్చాలి.**

**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 19** పర్యావరణానికి హాని కలిగించని బాణాసంచా కాలుస్తాము. హరిత టపాసులతో ఆనంద దీపావళిని జరుపుకుందాం. హానికరమైన రసయానాలతో తయారుచేసిన వానసంచాలను కాల్చకుండా ప్రభుత్వ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు హరిత టపాసులను కాల్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల కర్నూలు జిల్లా అధ్యక్షులు మురారి శంకరప్ప కోరారు. ఈరోజు కర్నూలు నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత ఆధ్వర్యంలో దీపావళి పండగ పురస్కరించుకొని ముస్లింలు క్రైస్తవులు హిందువులు పర్యావరణాన్ని కాపాడుదాం హరిత టపాసులను కాల్చుదాం అంటూ ప్రమిదలు వెలిగించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మురారి శంకరప్ప, మీసాల సుమలత లు మాట్లాడుతూ వాయు శబ్దా కాలుష్యం రానీ టపాసులను కాల్చాలని, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, పార్టీ క్యూ లేట్ వంటి తక్కువ కాలుష్య కారకాలను ఉత్పత్తి చేసే విధంగా గ్రీన్ క్రాకర్స్ ఉంటాయని తెలిపారు. హరిత టపాసులు తక్కువ పొగను విడుదల చేస్తూ, వాటిని కాల్చడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగాలని వాటిని కాల్చడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదు అన్నారు. హరిత టపాసులు పర్యావరణానికి హాని కలిగించని , తక్కువ వాయు కాలుష్యం విడుదల చేసే బాణసంచాన్ని కాల్చినప్పుడు నీటి ఆవిరి విడుదలవుతుందని, దుమ్ము కణాలను అణిచివేయడానికి సహాయ పడుతుందన్నారు. హానికరమైన క్రాకర్లలో ముడి పదార్థాలు ఉపయోగిస్తారని, గ్రీన్ క్రాకర్స్ లో 30% నుంచి 40% మాత్రమే కాలుష్యాన్ని విడుదల చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో షాలిమియా విశ్వదిరాం చిట్టెమ్మ, నాగమద్దమ్మ, కర్రెమ తదితరులు పాల్గొన్నారు




## దీపావళి శుభాకాంక్షలు. సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్....!



**సీతారామపురం అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** దీపావళిని పురస్కరించుకుని సీతారామపురం మండలం ప్రజలు మరియు మారంరెడ్డిపల్లి సొసైటీ రైతుల తరుపున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి మరియు మండల ప్రజలకు సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీకని.దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని మరియు ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని, వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సంకతాల శ్రీనివాసులు ఉన్నారు.

## అకాల వర్షంతో పంట నష్టం..

**లబోదిబో మంటున్న వేరుశెనగ రైతులు..**



**అనంతసాగరం అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** అనంతసాగరం మండల కేంద్రమైన గోవిందం పల్లి పాతాళపల్లి మంగుపల్లి గ్రామాలకు చెందిన రైతులు పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతినింది, అప్పు చేసి మరీ వ్యవసాయాన్ని సాగు చేసుకున్నామని రైతులు అంటున్నారు. కానీ ఈ అకాల వర్షంతో పెట్టిన పెట్టుబడులు రాక గంగ పాలవుతోందని బాధని వ్యక్తం చేస్తున్నారు దీనికి సంబంధించి ప్రభుత్వం ఏదైనా నష్టపరిహారం చెల్లించాలి. అని రైతులు తమ గోడుని విన్నవించుకుంటున్నారు.

## ఉరవకొండ నియోజకవర్గం పరిశీలకులు తాడిపత్రి రమేష్ రెడ్డి కలసిన వైసీపీ నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఉరవకొండ నియోజకవర్గం కేంద్రం లో కోటి సంతకాల సేకరణకు ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గం పరిశీలకులు తాడిపత్రి రమేష్ రెడ్డి,వైసీపీ రాష్ట్ర నాయకులు వజ్ర భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలసిన మరుట్ల వైసీపీ నాయకులు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు,దొంగల బయప రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,నాగరాజు,వెంకటేశ్,ఎర్రిస్వామి,నగేష్,బండారు ఎర్రిస్వామి,పెన్నోబులేసు,కరెంట్ విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన....మన ఫౌండేషన్ అధినేత మన్నేటి..




**ఉదయగిరి అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** మండల ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని ఉదయగిరి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐకమత్యం, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు.మన రాష్ట్రం మరోసారి వెలుగులదివ్వెలా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి మరియు కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి మరువలేనిదని ఆయన అన్నారు.

## టిడిపి యువ నాయకుడు మాలెపాటి భానుచందర్ మృతి పట్ల సంతాపం తెలిపిన...

**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మన్నేటి వెంకటరెడ్డి..!**



**ఉదయగిరి అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాలెపాటి భానుచందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాలెపాటి రవీంద్రనాయుడు గారి తనయుడు అయిన భానుచందర్ అకాల మరణం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మాలెపాటి సుబ్బానాయుడు గారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో ఆ కుటుంబంలో ఇటువంటి విషాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమని తెలిపారు.భానుచందర్ మరణంతో తెలుగుదేశం పార్టీ ఒక ప్రతిభావంతుడైన యువ నాయకుడిని కోల్పోయిందని వెంకట రెడ్డి అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. భానుచందర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## లిటిడిపి యువ నాయకుడు మాలెపాటి భానుచందర్ మృతి పట్ల సంతాపం తెలిపిన...!

**మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు..!**



**ఉదయగిరి అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు గారు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాలెపాటి భానుచందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాలెపాటి రవీంద్రనాయుడు గారి తనయుడు అయిన భానుచందర్ అకాల మరణం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మాలెపాటి సుబ్బానాయుడు గారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో ఆ కుటుంబంలో ఇటువంటి విషాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమని తెలిపారు.భానుచందర్ మరణంతో తెలుగుదేశం పార్టీ ఒక ప్రతిభావంతుడైన యువ నాయకుడిని కోల్పోయిందని బొల్లినేని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. భానుచందర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పిల్లలు జాగ్రత్త... జాగ్రత్త......!



**ఉదయగిరి అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** దీపావళి పండుగను ఆనందంగా, ప్రమాదరహితంగా జరుపుకోవాలని నెల్లూరు జిల్లా ఉదయగిరి సి.ఐ వెంకట్రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు..... టపాసులు పేల్చేటప్పుడు నిర్లక్ష్యం ప్రాణాంతకమవుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా సి.ఐ వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలు,పెద్దల పర్యవేక్షణలో మాత్రమే టపాసులు పేల్చాలని, గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు, డీజిల్ వంటి ద్రవ ఇంధనాల దగ్గర టపాసులు కాల్చరాదని సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని, శబ్ద కాలుష్యం నియంత్రణ నిబంధనలు పాటించాలని తెలిపారు.అలాగే, అనుమతి లేకుండా టపాసుల దుకాణాలు లేదా గిడ్డంగులు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పండుగ సురక్షితంగా జరుగుతుంది అని తెలియజేశారు.

## 57 మంది కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన ..!

**కావలి ఎమ్మెల్యే.. కావ్య కృష్ణారెడ్డి...!**



**కావలి అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గం లోని 696 మంది కి ఇప్పటి వరకు రూ. 6,17,48,841 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో 57 మంది లబ్ధిదారులకు రూ. 37,22,710 చెక్కులు అందజేశారు. రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు. మొత్తం 1000 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 696 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కావలి నియోజకవర్గంలోని అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారు.రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో ప్రథమ స్థానంలో ఉందన్నారు.

## అదృష్టం కోసం అన్వేషణ



**శిరివెళ్ల అక్టోబర్ 19 ప్రజా జ్యోతి న్యూస్** అడవిలో జోరుగా వజ్రాల వేట అదృష్టం వరిస్తుందన్న ఆశ ఒక్క వజ్రం దొరికితే జీవితమే మారిపోతుందన్న ఆలోచన దూరాన్ని సైతం లెక్కచేయకుండా నల్లమల సమీప పల్లెల్లో రాత్రిళ్ళు స్టే చేసి మరి తమ అదృష్టాన్ని వెతుక్కుంటున్నా సంఘటన సిరివెళ్ల మండలం నల్లమల అడవిలో అదృష్టం కోసం అన్వేషణ కొనసాగుతున్నది. వర్షాకాలం వచ్చిందంటే అదృష్టాన్ని పరీక్షించుకునే వారి సంఖ్య అధికంగా ఉంటుంది ప్రస్తుతం గత వారం రోజుల క్రితం అధిక వర్షాలకు వాగులు వంకలు కుండ జలపాతాలు పొంగిపొర్లడంతో వజ్రాల వేట ముమ్మరంగా కొనసాగుతున్నది. కడప కర్నూలు నంద్యాల, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వజ్రాల కోసం జనం వస్తూ అన్వేషణలో పడ్డారు. వివిధ ప్రాంతాల నుంచి ఆటోలు బస్సులు రైలు వంటి వాహనాల్లో వస్తుంటే, మహిళలు ఆర్టీసీ బస్సులో వస్తున్నారు. ఆశతో వెతుకుతున్నారు. మరికొందరు నిరాశతో వెనుదిరిగి వెళ్లి పోతతూ రెండు రోజుల తర్వాత తిరిగి వస్తున్నారు.గాజులపల్లె,మహాదేవ పురం అంజనేయ స్వామి కొట్టాల తదితర గ్రామాల లో రాత్రి ఉంటూ తెలవారి ఉదయాన్నే నల్లమల అడవి సమీపాన ఉన్న వాగు వద్దకు వెళ్లి వజ్రాల వేట కొనసాగిస్తున్నారు.గతంలో వజ్రాలు( రంగు రాళ్ళు ) దొరకడం వల్ల ఎందరో లక్షాధికారులు అయిన ఘటనలు ఉండటం వల్ల ఇక్కడ వజ్రాలకు నిలయంగా మారిందని అన్వేశకులు పేర్కొంటున్నారు. మరి కొందరు వజ్రాల వేట అన్వేషణలో అసువులు బాసిన సంఘటనలు సైతం ఉన్నాయని వివరిస్తున్నారు. నల్లమల అడవిలో పురాతన ఆలయాలు, కోనేరులు ఉండటం ఆలయాల సమీపాన వక్కిలేరు వాగు ఉండటం వల్ల నీటి వెంబడి వజ్రాలు కొట్టుకొని వస్తాయన్న సమాచారం అన్వేశకుల నమ్మకంగా పేర్కొంటున్నారు. అయితే పూర్వం నవాబులు వెలమ దొరలకు ప్రస్తుతం వజ్రాల వేట కొనసాగుతున్న ప్రాంతంలో యుద్ధం జరిగి ఎందరో సైనికులు ప్రాణాలు కోల్పోయిన చరిత్ర ఉన్నది. ఆనాడు మరణించిన సైనికుల వద్ద ఉన్నవి మరియు సైనికులు ధరించిన వజ్రవైఢూర్యాలు నేటికీ కూడ దొరుకుతుండడం విశేషం.

## కోవూరు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ....



**కోవూరు అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగగా దీపావళిని అభివర్ణించారు. దీపావళి కి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉందని పేరొన్నారు. దీపావళి పండుగ కోవూరు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని కోరారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణా సంచా కాల్చే సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి.. అని ఆ సర్వేశ్వరుడి కృపా కటాక్షాలతో పరిశ్రమలు, పాడి పంటలతో కోవూరు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియ చేశారు.

## దీపావళి శుభాకాంక్షలు. తగు జాగ్రత్తలు పాటించండి..



**ప్రజా జ్యోతి రిపోర్టర్ పామిడి.** చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే మహా పండుగ ు దీపావళి. దీపావళి అంటే “దీపాల వరుస” అని అర్థం. ఈ పండుగను ఆశ్వయుజ మాసం అమావాస్య నాడు జరుపుకుంటారు. ఇళ్లను దీపాలతో అలంకరించి, లక్ష్మీదేవిని పూజిస్తూ, కుటుంబసభ్యులు ఆనందంగా జరుపుకుంటారు. పురాణాల ప్రకారం, దీపావళిని నరకాసురుడిని సంహరించిన సందర్భంలో, అలాగే శ్రీరాముడు 14 ఏళ్ల వనవాసం అనంతరం అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో ఆనందోత్సవంగా జరుపుకుంటారు. ఈ పండుగ మన జీవితాల్లో వెలుగును నింపే శుభదినం. అయితే, టపాసులు. పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. చిన్నపిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే టపాసులు వెలిగించాలి. పర్యావరణాన్ని, ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సురక్షితంగా, ఆనందంగా దీపావళి జరుపుకుందాం. .దేశ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.. గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్, మరియుజి గుంటకల్ రెవిన్యూ డివిజన్ తరపున ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్. సాకే గోవిందు..

## పర్యాటక భద్రతపై కలెక్టర్ దృష్టి

**బాపట్ల, చీరాల బీచ్‌లలో పెట్రోలింగ్ ఆదేశాలు**



**బాపట్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బాపట్ల, చీరాల బీచ్‌లకు పెద్ద ఎత్తున పర్యాటకులు తరలి వచ్చే వీకెండ్ సీజన్‌లో ఏ అనర్థాలు చోటు చేసుకోకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ సూచించారు. వేటపాలెం మండలంలోని పొట్టి సుబ్బయ్యపాలెం బీచ్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకులు సముద్రతీరంలో నిర్లక్ష్యం వహించకుండా ఉండేలా శని, ఆదివారాల్లో రెగ్యులర్ పెట్రోలింగ్ బోట్లు సముద్రంలో ఉండాలి. పెట్రోలింగ్ సిబ్బందికి లైఫ్‌జాకెట్లు, విజిల్స్ వంటి భద్రతా సామగ్రి అందుబాటులో ఉండాలి అని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బీచ్ పరిసరాల్లో శుభ్రతపైనా దృష్టి పెట్టాలని సూచిస్తూ, పొట్టి సుబ్బయ్యపాలెం నుండి రామాపురం బీచ్ వరకు రోడ్డు విస్తరణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పర్యాటకుల సౌకర్యార్థం బీచ్ వద్ద ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు.తరువాత మత్స్యకారులతో మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న బోట్లతో వేటకు వెళ్లే స్థానిక జాలర్లు, చెన్నై వైపు నుంచి పెద్ద బోట్ల రాకతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దానికి అడ్డుకట్ట వేయాలి అని కలెక్టర్‌ను కోరారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నదీ, గ్రామంలో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నదీ మత్స్యకారుల విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎంపీడీఓ రాజేష్, తహసీల్దార్ గీతారాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

## కొత్త వలసగ్రామంలో ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ప్రారంభించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ సివేరి దోన్నుదొర.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 19. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ ప్రజల చిరకాలచిరకాలకల కూటమి ప్రభుత్వంలో నెరవేరింది. ఎప్పటినుండో కొత్తవలస గ్రామంలో బస్సులునిలుపుదల చేయాలని పదేపదే స్థానిక ప్రజలు ఫిర్యాదులు వినతి పత్రాలు అధికారులకు అందజేసిన సమస్య పరిష్కారం కాలేదని ఇటీవల కాలంలోవిజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ దొరను తెలుగుదేశం పార్టీ నాయకులు. ప్రజలు కలిసి కొత్తవలస గ్రామంలో చుట్టు ప్రక్క గ్రామా ప్రజల అవసరాల నిమిత్తం రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేయాలని చైర్మన్ ను కోరగా అంటేనే స్పందించిన చైర్మన్ కొత్తవలసలో రిక్వెస్ట్ ఆర్టీసీ బస్ స్టాప్ ఏర్పరచడం జరుగుతుందని తెలిపి.రెండు రోజులు గడవకముందే ఆదివారము నాడు చైర్మన్ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుసమరెడ్డిగురువులు. పార్టీ నాయకులు సుబ్బారావు. బాబి. రవీంద్ర. భీమన్న. అరకు వేలి పి.ఎ.సిఎస్ చైర్మన్ పెట్టే పెట్టే లి రాము. తదితరులు పాల్గొనగా స్థానిక ప్రజలు దొరకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రైస్తవులపై జరుగుతున్న దాడులు అమానుషం

**-ఏఐసీసీ అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం.**



**ముదినేపల్లి అక్టోబర్ 19 ప్రజాజ్యోతి న్యూస్ :** క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు జాన్ బెన్నీ లింగం కోరారు. ముదినేపల్లిలో శుక్రవారం క్రిస్టియన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జీసస్ క్రైస్ట్ ప్రేయర్ హాల్లో దైవ సేవకులకు మేలుకొలుపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాన్ బెన్ని మాట్లాడుతూ క్రైస్తవులందరు ఐక్యంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సేవ చేస్తున్న పాస్టర్లను చిన్నచూపు చూస్తున్న బడా బాబులు అవమానకరంగా ప్రవర్తించడం శోచనీయమన్నారు. కార్పొరేట్ పాస్టర్లు డబ్బులకు పరిమితమై ఆత్మలను పట్టించుకోవడం లేదన్నారు. దైవ సేవకులకు రావలసిన 13 నెలల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఏపీసిపిఏ అధ్యక్షులు ఎండి ఇస్మాయేల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో క్రైస్తవులకు అండగా ఉంటామని చెప్పే రాజకీయ పక్షాలు నేడు వెన్నుచూపుతున్నాయన్నారు. త్వరలో చేపట్టే నిరసన కార్యక్రమాల్లో క్రైస్తవులు , పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యేవేలు రాజు , రాజ్ కుమార్, కోఆర్డినేటర్ సతీష్ కుమార్ , ప్రతినిధులు ముత్యాల జయరాజు,జోసఫ్,నాయకులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక..!**

**కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడి..!**



**వింజమూరు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి మధు)** జిల్లా మరియు రాష్ట్ర ప్రజలందరికీ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు..ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ తెలిపారు.టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధ్కైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు.

## నవ వధువుకు పెళ్ళికానుక అందజేసిన.. మన ఫౌండేషన్ అధినేత...

**మన్నేటి వెంకటరెడ్డి**



**ఉదయగిరి అక్టోబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల కేంద్రం లోని కోళ్ల వీధికి చెందిన షేక్ జానీ భాషా శ్రీమతి దిల్ షాద్ దంపతుల కుమార్తె వివాహ సందర్భాన్ని పురస్కరించుకొని, మన ఫౌండేషన్ అధినేత(మన్నేటి వెంకట్ రెడ్డి ) మన ఫౌండేషన్ ద్వారా పెళ్లి కానుకగా స్థానిక నాయకుల, మన ఫౌండేషన్ సభ్యులు ద్వారా పెళ్లికుమార్తెకు అందజేశారు.ఈ సందర్భంగా మన ఫౌండేషన్ అధినేత మన్నేటి గారు నూతన వధూవరులకు హృదయపూర్వక ఆశీర్వాదాలు తెలుపుతూ, వారి జీవితాలు ఆనందం, ఐశ్వర్యం, పరస్పర ప్రేమతో నిండిపోవాలని ఆకాంక్షించారు. అంతేకాక, మన ఫౌండేషన్ ద్వారా పేద మరియు అవసరమైన కుటుంబాలకు విద్య, వైద్యం, వివాహ సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా అందజేయబడుతున్నాయని తెలిపారు. సామాజిక సేవ పట్ల భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో, మట్ల రామయ్య, లక్ష్మయ్య, రంతుజానీ ,స్థానిక నాయకులు, మన ఫౌండేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

# సురక్షితంగా ఆనందంగా దీపావళి జరుపుకోండి

**బాపట్ల అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** దీపావళి పర్వదినం సందర్భంగా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్, ఐపీఎస్.అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలందరికీ, పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం ప్రజలందరూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకుంటూ తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిచేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 112 కి లేదా సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు.అనుమతులు లేకుండా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచిన, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసుల విక్రయదారులు పాటించవలసిన సూచనలు: లైసెన్స్ ఉన్నవారే టపాసుల విక్రయాలు చేయాలి.కేటాయించిన ప్రదేశాల్లోనే విక్రయాలు జరపాలి.షాపుల్లో నీరు, ఇసుక, అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలి. షాపుల మధ్య నిర్దేశిత దూరం పాటించాలి. చిన్నపిల్లలను విక్రయాల పనుల్లో పాల్గొననివ్వకూడదు.ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలి.కాటన్ దుస్తులు ధరించాలి.ఇంటిలోపల లేదా రోడ్డు పక్కన టపాసులు కాల్చకూడదు. నీరు, ప్రథమ చికిత్స సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలి. సగం కాలిన టపాసులను మళ్లీ వెలిగించకూడదు. గాజు సీసాలు లేదా ఇనుప పాత్రల్లో టపాసులు కాల్చరాదు. ఆస్పత్రుల వద్ద టపాసులు




కాల్చకూడదని ఎస్పీ హెచ్చరించారు.ప్రజలందరూ సురక్షితంగా, ఆనందంగా, కాలుష్యరహితంగా దీపావళి పండుగను జరుపుకోవాలి అని జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ సూచించారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దీపావళి పండుగను సరికొత్త ఉత్సాహంతో, భద్రతా జాగ్రత్తలతో జరుపుకోవాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు సూచించారు. చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే దీపాల పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఐక్యత, శాంతిని ప్రసరింప జేయాలని ఆయన ఆకాంక్షించారు.దీపావళి సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను పెద్దల పర్యవేక్షణలో ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు, ప్రభుత్వ అధికారులు, పోలీసు సిబ్బంది, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ మన జీవితాలలో కొత్త వెలుగులు, కొత్త ఆశలను నింపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో సుఖసంతోషాల మధ్య పండుగను జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి




**కుక్కునూరు,ప్రజా జ్యోతి, అక్టోబర్19 :** రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు కుక్కునూరు మండల కేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,సీపీఐ కుక్కునూరు మండల సమితి కోరారు.ఈ సందర్భంగా సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య మాట్లాడుతూ,సీసీఐ కేంద్రం ఏర్పాటు కాకపోవడంతో పత్తి ప్రవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు పత్తి తీత సీజన్ కావడంతో దళారులు కన్ను పడి రైతు నిలువు దోపిడీకి గురైతున్నాడని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా.శ్యామల,రైతు సంఘం జిల్లా నాయకులు మైసాక్షి. వెంకటాచారి,సహాయ కార్యదర్శి కూరాకుల. బాబూరావు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల తో ముఖ్యమంత్రి చర్చలు జరపడం అభినందనీయం బిసి ఉపాధ్యాయ నేత

డా.సందే మాధవ రావు

**గుంతకల్లు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగుల కోసం కొత్తగా 3.64% డీఏ పెంపు ప్రకటించారు.ఈ పెంపు నవంబర్ 1, 2025 నుంచి అమలులోకి రానుందని ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో చర్చించడం అభినందనీయమని బీసీ ఉపాధ్యాయ నేత డాక్టర్ సంధ్య మాధవరావు అన్నారు. మాధవరావు మాట్లాడుతూ 2024 జనవరి నుండి ఇప్పటివరకు సుమారు ?7000 కోట్లు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. అదేవిధంగా సుమారు ?830 కోట్లు విలువైన ' కూడా ఉద్యోగులకు బకాయిలుగా ఉన్నాయి. పోలీస్ సిబ్బందికి సంబంధించిన " ను రెండు విడతల్లో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా ఉద్యోగుల కోసం చైల్డ్ కేర్ లీవ్వులను 180 రోజులు వరకు, రిటైర్మెంట్ వరకు పొందేలా అవకాశం కల్పించారు. ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతుల మార్గాన్ని కూడా సవరించి త్వరలో అమలు చేయను న్నారు.ముఖ్యమంత్రి ఉద్యోగు లు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభినం దించారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల పాత పింఛన్ అమలుపై ప్రభుత్వం స్పష్ట మైన నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం లో ఉద్యోగులు పట్ల నిర్లక్ష్యం చేసి,సంఘాల నాయకులు అవమాన చేసి, పోలీసులు కేసుల పెట్టిన విషయం తెలిసిందే.అయితే నేడు ప్రభుత్వం మంత్రుల బృందం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించి,కొన్ని రకాల ప్రయో జనాలు కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతు న్నానని.మిగిలిన అన్ని రకాల ప్రయోజనాలు వెంటనే పరిష్క రించ గలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ని కలిసిన ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర కమిటీ సభ్యులు



**కాకినాడ జిల్లా అక్టోబర్ 19( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఆంధ్రా భద్రాద్రి కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,పత్రి రమణ,గోగుల వెంకటేశ్వరరావు (బుజ్జి),అనంతపల్లి శ్రీను,వెలుగూరి హరేరామ్,పచ్చారి ప్రసాద్,నేతి శ్రీనివాసరావు, చిలకమర్తి వీరభద్రం తదితరులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ని కలిసి ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని సందర్శించాలని,ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులని ఫోటోలు ద్వారా ఆయనకు వివరించి,ప్రభుత్వ నిధులు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర పర్యటనకు త్వరలోనే వస్తానని,స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో చర్చించి ప్రభుత్వం ద్వారా వెంటనే నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,అలాగే క్షేత్ర నిర్మాణానికి తన వంతు సహాయంగా సొంత నిధులు కూడా కేటాయిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

## మంత్రిని కలిసిన జనసేన నాయకులు...!



**ఆత్మకూరు, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా జనసేన నాయకులు విజయవాడలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ పరిస్థితి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి నలిశెట్టి శ్రీధర్, నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా జనసేన నాయకులు నారదాసు రవి, అనిల్ రాయల్ బండిలు ఉన్నారు.

## పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి...!

**ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి..!**



**ఆత్మకూరు, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకునే దీపావళి పండుగను ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆకాంక్షించారు.నరకాసురుని పీడను శక్తి స్వరూపిణి అయిన సత్యభామ వధించి లోకానికి ఆనందంగా కలిగిచేసిన సందర్భంగా, నరకాసురుని పీడ వదలడంతో పాటు స్త్రీ శక్తికి ప్రతీకగా పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపాలు వెలిగించి దీపకాంతులు వెదజల్లుతూ దీపావళి పండుగ జరుపుకోవాలని, పర్యావరణ సహితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ప్రమాదరహిత, ఆరోగ్యవంతమైన దీపావళిని జరుపుకోవాలని కోరారు.

## వార్డు కమిటీల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే



**అక్టోబర్ 19 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఈరోజు ప్రొద్దుటూరు నియోజకవర్గం పురపాలక సంఘం 4వ వార్డు నందు వై.యస్.ఆర్.సి.పి వార్డు పార్టీ కమిటీల ఏర్పాటు సన్నాహక సమావేశంలో పాల్గొన్న వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. అనుభంద విభాగాల పార్టీ కమిటీలలో ఉండే సభ్యులకు మన ప్రియతమ మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా లభించే ప్రయోజనాలను క్లుప్తంగా 4వ వార్డు సభ్యులకు వివరించన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి , వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కో ఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి పలువురు వై.యస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు మరియు ఆ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తిరుచానూరు గ్రామపంచాయతీలో ఘనంగా ఆయుధ పూజ



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుచానూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయుధ పూజ (వాహన పూజ) కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని వాహనాలు మరియు పారిశుద్ధ్య సామగ్రికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, 7వ వార్డు నెంబర్ పి. ముని రత్నం రెడ్డి గారు విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే, వార్డు నెంబర్ పసుపు చంద్రశేఖర్, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, పంచాయతీ సూపర్వైజర్లు మరియు పంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మికులకు యూనిఫామ్, ప్రసాదాల పంపిణీ వాహన పూజ అనంతరం, ముఖ్య అతిథులు మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కొత్త యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అనంతరం, పూజ ప్రసాదాలను అందరికీ పంచిపెట్టారు. శ్రమకు మరియు శుభ్రతకు చిహ్నమైన పరికరాలకు పూజ చేయడం పట్ల కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బంది మరియు నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా వైద్యశాలను పరిశీలించిన అధికారులు,ప్రజాప్రతినిధులు....



**ఆత్మకూరు, అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలను ఆదివారం ఆర్డీఓ బి పావని, డిఎస్పి కే వేణుగోపాల్, కూటమి నాయకులు పరిశీలించారు. శనివారం రాత్రి విద్యుత్ సమస్య తలెత్తిందంటూ మీడియాలో కధనాలు ప్రసారం కావడంతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమస్యను తెలుసుకోవాలంటూ సూచించారు. దీంతో ఆదివారం ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు, నాయకులు జిల్లా ప్రభుత్వాసుపత్రిని పరిశీలించారు. జనరేటర్ పనితీరును స్వయంగా సిబ్బందిచే ప్రారంభించి పరిశీలించారు. అనంతరం హాస్పిటల్ లోని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. కేవలం 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే విద్యుత్ ఆగిందని, తమకే సమస్య తలెత్తలేదని రోగులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి సూపరింటెండెంట్ మునికృష్ణ మాట్లాడుతూ పది నిమిషాల్లోనే జనరేటర్ స్టార్ట్ చేశారని, ఎలాంటి సమస్య లేదని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన సూచన మేరకు ఆసుపత్రిని పరిశీలించామన్నారు. ఎలాంటి సమస్య లేదని ఆయన తెలిపారు. వర్షం కారణంగా జనరేటర్ వేయడం ఆలస్యమైందని పేర్కొన్నారు. బిజెపి జిల్లా నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆనం రామనారాయణ రెడ్డి ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి జిల్లా ఆసుపత్రి చేశారని, ప్రస్తుతం దీనిని 150 పడకలకు విస్తరించేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఎప్పటికప్పుడు ఇక్కడ జరుగుతున్న విషయాలను తెలుసుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భూమిరెడ్డి పావని, డిఎస్పీ వేణుగోపాల్, కార్యక్రమంలో సిఐ గంగాధర్, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి టౌన్ అధ్యక్షులు నున్న సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పై ట్రంప్ సుంకాల యుద్ధం బుక్ లైట్స్ విడుదల చేసిన సిపిఎం నాయకులు



**గుంతకల్లు అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** ఆదివారం గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారత్ పై ట్రంప్ సుంకాల యుద్ధం అనే బుక్ లెట్స్ ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన దేశ ఎగుమతుల పైన అధిక సుంకాలు వేస్తూ మన ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయా లని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడు మన దేశ ఎగుమతు లైన రొయ్యలు, బట్టలు, జనరిక్ మందులు,ఇతర అనేక వస్తువులపై దాదాపుగా 50% పైగా అధిక సుంకాలు వేస్తున్నా రు.దీనిని కప్పిపుచ్చుడానికి ఈరోజు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్లు,మోటార్ సైకిళ్లు,ఇతర ఎలక్ట్రికల్ వస్తువుల పైన జీఎస్టీ తగ్గిస్తున్నామని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నా రు. మరి వాస్తవంగా గత 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం జీఎస్టీ పేరుతో అనేక రకాల టాక్సులతో మన దగ్గర డబ్బులను వసూలు చేసి అతి తక్కువ శాతం జి ఎస్ టి ని తగ్గించి గొప్పలు చెబుతుంది.మన రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అన్ని తెలిసి కూడా ఈరోజు బిజెపికి మోకరించి కేంద్ర ప్రభుత్వం చెప్పింది మాటగా జిఎస్టి తగ్గించామని ప్రచారం చేస్తుంది ఈ విషయాలన్నీ ప్రజలకి తెలియజేయడానికే సిపిఎం పార్టీ ఈ బుక్లెట్లను రిలీజ్ చేసింది.ప్రజలందరూ కూడా ఈ బుక్లెట్స్ ని చదివి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన దేశ ప్రజల పైన విధిస్తున్న సుంకాల బాదుడును తెలుసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలుసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు జ్యోతి,జయమ్మ, చంద్రశేఖర్, షబ్బీర్, రామ నాయక్,షాషా,జగదీష్, తిమ్మప్ప, భాష, తదితరులు పాల్గొన్నారు.

# హత్యకు కేవలం ఆర్థిక లావాదేవీలే కారణం,క్రిమినల్స్ కు కులం, మతం ఉండదు





**అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)**కందుకూరు గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామం లో హత్యగావించబడ్డ తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు అనిత, నారాయణ ..........స్పష్టం చేసిన మంత్రులు. ముఖ్యమంత్రి ఆదేశాలతో భాదిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించిన మంత్రులు. భాదితురాలిని, ఆమె కుటుంబాన్ని ఆదుకునే విషయమై ముఖ్యమంత్రి కి సమగ్ర నివేదిక అందజేస్తామని ప్రకటించిన మంత్రులు. గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు హత్యోదంతం పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హెూం శాఖామాత్యులు వంగలపూడి అనిత తెలిపారు. అక్టోబర్ 2 న హత్య జరిగిన జిల్లాలోని గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో భాదిత కుటుంబాన్ని ఆదివారం మంత్రులు అనిత, నారాయణ పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్య సుజాత ను, అతని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించడమే కాకుండా నేరుగా అక్కడి నుండే బాధితురాలితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారితో మాట్లాడించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత, మున్సిపల్ వ్యవహారాల మంత్రి నారాయణ తో కలసి మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్టకర సంఘటనయని, ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరేపించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. భాదితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అయితే ఆడబిడ్డ ఆవేదన, అతని తల్లిదండ్రుల కడుపు కోతను గమనించి హత్యను రాజకీయం చేయవద్దని అందరికీ నమస్కరించి చెబుతున్నామన్నారు. క్రిమినల్స్ కు కుల, మతాలు ఉండవని, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. భర్తను కోల్పోయి విషాదంలో ఉన్న సుజాత, వారి పిల్లలను ఆదుకునే విషయమై సమగ్ర నివేదిక తయారుచేసి ముఖ్యమంత్రి కి అందిస్తామన్నారు. ఈ సందర్బంగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తన వ్యక్తిగత నిధులు 5 లక్షల రూపాయలను భాదితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన యస్ బ్యాంక్ లాభం: రూ. 654 కోట్లు

**ముంబై:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్ నికర లాభం రూ. 654 కోట్లకు చేరింది. గత క్యూ2లో నమోదైన రూ. 553 కోట్లతో పోలిస్తే 18 శాతం పెరిగింది. ఇక లోన్‌బుక్ 6.4 శాతం వృద్ధి చెందడంతో కీలకమైన నికర వడ్డీ ఆదాయం 0.10 శాతం మెరుగుపడి 4.6 శాతానికి చేరింది. ఇతర ఆదాయం 16.9 శాతం పెరిగి రూ. 1,644 కోట్లుగా నమోదైంది.






# భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదు

సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలి

తీర ప్రాంత గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, అక్టోబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ అల్పపీడనం 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణమధ్య బంగాళాఖాతం,పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉంటుందని, ఈ ప్రభావంతో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదు అక్టోబర్ 21వ తేదీ మధ్యాహ్నం నుండి దక్షిణ మరియు మధ్య బంగాళాఖాతంలోకి సముద్రయాత్రలు చేయరాదని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ అయినట్లు కలెక్టర్ తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలన్నారు. వాతావరణ శాఖ సూచన మేరకు అక్టోబరు 22 మరియు 23 అక్టోబర్ తేదీల్లో సముద్రయాత్రలు చేయరాదని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 45%-%65 కిమీ వరకు ఉండవచ్చున్నారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, జిల్లా అధికారుల సూచనలను పాటించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం తాత్కాలికంగా రద్దు



**బాపట్ల అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్, ఐపీఎస్ ప్రతి సోమవారం జరుగుతుండే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ నెల 20వ తేదీ (సోమవారం) తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. దీపావళి పండుగ కారణంగా ప్రభుత్వ సెలవు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.సుదూర ప్రాంతాల నుండి వేదికకు రానున్న ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఎస్పీ సూచించారు.

## అన్నవరం కార్తీక మాసం వేడుకలు:

భక్తుల సౌకర్యానికి ఏర్పాట్లు పూర్తి



**అన్నవరం అక్టోబర్ 19 ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్వి ప్రసాద్** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం లో కార్తీక మాసం సందర్భంగా భక్తులు వ్రతాలు, దర్శనాలు, సేవల్లో పాల్గొననున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తిచేసామని తెలిపారు. భక్తులు శ్రద్ధాభక్తితో స్వామివారిని దర్శించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి...

4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు......





**చాగలమర్రి , అక్టోబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)** కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకునే దీపావళి పండుగను చాగలమర్రి మండల ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణహితంగా జరుపుకోవాలని చాగలమర్రి 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు ఆకాంక్షించారు.జెట్టి నాగరాజు మాట్లాడుతూ నరకాసురుని పీడను శక్తి స్వరూపిణి అయిన సత్యభామ వధించి లోకానికి ఆనందంగా కలిగిచేసిన సందర్భంగా, నరకాసురుని పీడ వదలడంతో పాటు స్త్రీ శక్తికి ప్రతీకగా పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. జెట్టి కుమార్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపాలు వెలిగించి దీపకాంతులు వెదజల్లుతూ దీపావళి పండుగ జరుపుకోవాలని, పర్యావరణ సహితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ప్రమాదరహిత, ఆరోగ్యవంతమైన దీపావళిని జరుపుకోవాలని కోరారు.

## బాపట్ల: కలెక్టర్ విజ్ఞప్తి సుఖ సంతోషాలతో దీపావళి జరుపుకోండి



**బాపట్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు, బాపట్ల జిల్లా ప్రజలందరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా దీపావళి పండుగను జరుపుకోవాలి. ఈ సందర్భంలో కలెక్టర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## భట్నవిల్లి: అభివృద్ధి అవగాహన సదస్సు



**అమలాపురం అక్టోబర్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి** అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామంలో గ్రామ కమిటీని గ్రామ కమిటీ అధ్యక్షుడు మండలిక సుబ్రహ్మణ్యం శర్మ, ప్రధాన కార్యదర్శి నామాడి తారక్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు.సదస్సులో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర స్థాయి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. హైటెక్ కాలనీలో 22 లక్షల రూపాయల రోడ్ల నిర్మాణం, త్వరలో ఇందిరమ్మ కాలానికి సంబంధించిన మంచి నీటి కుళాయిలు, రోడ్ల పనులు కూడా ప్రారంభం కానున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి కాట్రు శ్రీనుబాబు, నేదునూరి బాలయ్య, పుణ్య మంతుల రమేష్, కాటికిదల వెంకట్రావు, మెట్టి ప్రసాద్, తోత్తరముడి సత్యనారాయణ, నామాడి శివ ప్రసాద్, ఇళ్ల రాంబాబు, కాట్రు వెంకటేశ్వరావు, పెదపూడి వెంకట్రావు, జల్లి బాబ్జి, చిల్లె ముక్తేశ్వరావు, గోపి ఆదినారాయణ, పండు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com